
2లో...

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 17, డిసెంబర్ 2022 16 పేజీలు

## 22 ఏళ్లు గడచినా.. పట్టించుకోరా

2 లో..

**వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల తిప్పలు**
**రెగ్యూలరైజేషన్ ఉత్తర్వులు జారీ చేయాలన్న ఉద్యోగులు**



ప్రభాతవార్త ప్రతినిధి, సూర్యాపేట

వైద్య ఆరోగ్య శాఖలో 22 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యూలరైజ్ కాకపోవటం వలన ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. పారామెడికల్ విభాగంలో 1214 మంది సుధీర్ఘంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని పోరాట, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వారి సమస్యను తీసుకుపోవటం జరిగింది. అయినప్పటికి వారి సమస్యను పట్టించుకున్న వారు కరువయ్యారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమబద్ధీకరణకు అర్హత కలిగి ఉన్నప్పటికి అమలు చేయటంలో తెలంగాణ రాష్ట్ర


2 లో..

**అంగన్‌వాడీలకు నెల దాటినా సరఫరా కాని పప్పు, పాల ప్యాకెట్లు**

# పచ్చి పులుసే దిక్కు

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త :

**జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పు, పాల ప్యాకెట్ల సరఫరా నిలిచిపోయింది. దీంతో పప్పు, పాలు లేకుండానే పచ్చిపులుసు, సాంబారు, వివిధ రకాల పుల్ల కూరలను వండి వడ్డిస్తున్న పరిస్థితి నెలకొన్నది. గత నెల నుండి ఈ దుస్థితి నెలకొన్నా చక్కదిద్దే దిశగా చర్యలు లేవు. పౌష్టికాహారానికి కోత వేసి మాతా శిశు ఆరోగ్యం, ఎదుగుదలపై సమగ్ర సర్వే చేపట్టడంపైన తీవ్ర విమర్శలు నెలకొన్నాయి.**

జిల్లాలోని అంగన్‌వాడీలకు ప్రతి నెలా 26 వేల కేజీల కంది పప్పు అవసరం. గర్బిణీలు, బాలింతలకు రోజుకు ఒక్కొక్కరికి రోజుకు 30 గ్రాముల కందిపప్పు, పాలు, గుడ్డు, కూరగాయలు, ఆకుకూరలను వండి వడ్డించాల్సి ఉంటుంది. జిల్లాలోని ఐసిడిఎస్‌లో 9 సిడిపివో ప్రాజెక్టులు ఉండగా దేవరకొండలో 284 అంగన్‌వాడీ కేంద్రాలు, అనుములలో 255, చింతపల్లిలో 185, దామరచర్లలో 251, నకిరేకల్‌లో 250, కొండమల్లేపల్లిలో 179, మునుగోడులో 169, నల్లగొండ అర్బన్ 309, మిర్యాలగూడ అర్బన్ 211ల వారీగా జిల్లా వ్యాప్తంగా 2093 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటికి వచ్చే 6 నెలల నుండి మూడేళ్లలోపు పిల్లలు 44839 మంది, 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలు 25264 మంది, గర్బిణీలు 11090 మంది, బాలింతలు 9607 మంది, ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల వరకు జిల్లాలోని మొత్తం బాలబాలికలు 25264 మందికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేసు_్తన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్బిణీలు, బాలింతలకు రోజుకు 200 మి.లీ పాల చొప్పున నెల రోజులు వేడి చేసి ఇవ్వాలి. రోజూ ఉడకబెట్టిన కోడిగ్రుడ్డుతో పాటు పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు ఇవ్వాల్సి ఉంది. కానీ జిల్లాలో కందిపప్పు, పాలు, గ్రుడ్లు సరఫరా నిలిచిపోయి నెల

## పాలకులు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి

**-ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న**



మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రస్తుత సమాజం కులం, మతం ప్రాతిపదికన విభజించబడిందని,దాంతో సమాజంలో అసహజదోరణి ప్రభలి సమాజానికి తప్పుడు సాంకేతం వెళ్తున్నందున ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన పాలకులు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని ప్రజావాగ్గేకారుడు, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణం హౌజింగ్‌బోర్డులో

# గర్భిణీకి నర్సుల ఆపరేషన్

**నవజాత శిశువు మృతి**



**వైద్యుల గైర్హాజరు ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన**


2 లో..

## ప్రభుత్వ బడుల్లో ప్రతి నెలా పేరెంట్, టీచర్స్ మీట్

**విద్యార్థుల సమగ్ర ప్రగతిపై సమీక్ష**
**మంచి ఫలితాల సాధనకు ప్రభుత్వం నిర్ణయం**

చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి నెలా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల సమగ్ర ప్రగతిపై సమీక్షిస్తున్నారు. ఇటీవల ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించి తరగతుల వారీగా ప్రతి


2లో...

# నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలి

సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లాలోని ఎంపిడిఓలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మండలంలో జరుగుతున్న పనులపై ప్రతిరోజు పర్యవేక్షిస్తూ మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ ఎంపిడిఓలను, జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపిడిఓలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలలో మొక్కల పెంపకం, గ్రామీణ ఉపాధి హామీ పనులు, దళిత బంధు, మన ఊరు మన బడి పనుల పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. స్వచ్ఛ భారత్ మిషన్ రెండో విడతలు లో భాగంగా కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని ఇంకుడు తడి తడి చెత్త పొడి చెత్త ఇంటి స్థాయిలోనే వేరుచేసి డ్వాక్రాకు అందజేసే నా గ్రామస్తులను చైతన్యం చేసే విధంగా పంచాయతీలకు తగు ఆదేశాలు జారీచేసి తద్వారా అన్ని గ్రామ పంచాయతీలను ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామపంచాయతీలుగా మలచి ఓడిఎఫ్ జీపీలుగా డిక్లేర్ చేయాలని ఎంపీడీవోలకు ఎంపీలకు ఏపీయులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ -20 23 క్రింద ఈనెల 31 లోపు ప్రతి గ్రామపంచాయతీ విలేజ్ లెవెల్ సెల్ఫ్ అసైన్మెంట్ ఆన్లైన్ చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పల్లె ప్రకృతి వనాలు యాప్ లో అప్లోడ్ చేయాలని తప్పక చేయాలని కలెక్టర్ తెలిపారు. మండల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిర్లక్ష్యం కనబర్చిన వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. గ్రామ పంచాయతీల్లో, ప్రతి హ్యాబిటేషన్ లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి యువత ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికీ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడా ప్రాంగణాల ఏర్పాటు చేయని ప్రదేశాలలో స్థలాలను తహశీల్దార్ లతో మాట్లాడి వెంటనే గుర్తించి నివేదిక సమర్పించి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామాలలో నర్సరీ లను సందర్శించాలని, అందులో పెరుగుతున్న మొక్కలను పరిశీలించాలని, రాబోయే సంవత్సరానికి ప్లాంటేషన్ కొరకు ఎన్ని మొక్కలు అవసరం ఉంటాయి. ఏ సైజ్ లో ఎన్ని ఉన్నాయో చూసి మండలంలో అవెన్యూ, ఇన్స్టిట్యూషనల్, గృహ అవసరాల మేరకు ఎంత మేరకు అవసరం అవుతాయి అంచనా వేసి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న మొక్కలకు నీటి సరఫరా జరుగుతున్నది, లేనిది, మట్టి సేకరణ, సీడ్స్ తో పాటు, మొక్కల పెరుగుదలను గమనించాలని, ప్రతి వారం మానిటరింగ్ చేస్తూ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో ఎఫ్.టి. ఓ. జనరేషన్ తక్కువ నమోదు కావడం జరుగుతున్నదని, లేబర్ కంపోనెంట్ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మండలాల వారీగా లేబర్ కంపోనెంట్ పెంచాలని, ప్రతి రోజు పంచాయతీ సెక్రెటరీ లు చేస్తున్న పనికి సంబంధించిన ఫోటోలు అప్లోడ్ చేసేవిధంగా చూడాలని ఆదేశించారు.జిల్లాలో మన ఊరు మన బడి తమ తమ మండలాల్లో మన ఊరు మన బడి క్రింద జరుగుతున్న పాఠశాలల్లో చేపడుతున్న పనులను పరిశీలన చేసి ఎస్టిమేట్ ల ప్రకారం, నాణ్యతగా పనులు జరిగే విధంగా పరివేక్షించాలన్నారుఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. కిరణ్ కుమార్, , ఏపీ డి పెంటయ్య డిపిఒ యాదయ్య డి ఎల్ పి ఓ సాంబిరెడ్డి ఈజిఎస్ అంబుడ్స్ మెన్ లచ్చి రామ్ నాయక్ ఎస్ బి ఎం కోఆర్డినేటర్ నాగేందర్ సిబ్బంది ,జిల్లాలోని ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీకి నర్సుల ఆపరేషన్

దేవరకొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కడుపులో నలుసు పడ్డప్పటినుంచి పుట్టబోయే బిడ్డపై ఎన్నో ఆశలు ఇంకెన్నో ఊహలతో మురిసిపోతుంది. ఆ తల్లి నవ మాసాలు మోసి తీరా పురుడు పోసుకునే సమయానికి కొందరు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వాళ్ల అలసత్వం వల్ల ఆ తల్లులకు కాన్పు సమయంలోనే గర్భశోకం మిగులుస్తున్నారు. అలాంటి ఘటనే దేవరకొండ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం వికటించి నవజాత శిశువు మృతి చెందిన విషాదకర ఘటన జరిగింది. అయితే ఆ వైద్యం చేసింది మాత్రం డాక్టర్ కాదు, విధుల్లో ఉన్న నర్సులు, నాంపల్లి మండలం సుంకిశాల గ్రామానికి చెందిన మేతరి మనుష (21) కి నవ మాసాలు నిండడంతో గురువారం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో తమ బిడ్డ పడుతున్న కష్టం చూడలేక తల్లిదండ్రులు పుల్లమ్మ , శ్రీరాములు ఉదయం 11 గంటల సమయంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. నొప్పులు బాగా వస్తున్నాయని మనుష ఆస్పత్రి డాక్టర్లతో చెప్పింది. ఆమెను పరీక్షించిన డాక్టర్ ఆమెకు ఆపరేషన్ అవసరం లేకుండా డెలివరీ అవుతుందని బాగానే ఉందని ఇంటికి తీసుకెళ్ళమని రకరకాలుగా సముదాయించారు. దీంతో మనుష తల్లిదండ్రులు నొప్పులు తీవ్రంగా ఉన్నాయని ఇక్కడే ఉంటామని సమాధానం ఇచ్చారు. ఎవరు పట్టించుకోకపోవడంతో సాయంత్రం 6 గంటల వరకు ఆస్పత్రిలోనే నిరీక్షించారు. సహనం కోల్పోయిన గర్భిని తల్లిదండ్రులు బంధువులు తెలిసిన ఒ అంగన్వాడి టీచర్, లాయర్ ఉమాకాంత్ కు ఫోన్ చేశారు. దీంతో వారు సూపరిండెంట్ డాక్టర్ రాములు నాయక్ ఫోన్ చేయడంతో ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. కాగా గర్భిణి మనుష కు ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహించకుండా డాక్టర్లను పిలిచిన రాలేదని గర్భిని తల్లిదండ్రులు, బంధువులు అంటున్నారు, సాయంత్రం 6 గంటల కు అడ్మిట్ అయిన అనంతరం నార్మల్ డెలివరీ అవుతుందని కుటుంబ సభ్యులకు ఆసుపత్రి సిబ్బంది చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయారు. నార్మల్ డెలివరీ కోసం రాత్రి 2 గంటల వరకు ఆస్పత్రిలోనే ఉంటూ ఎదురుచూసిన ఫలితం లేదు, పరిస్థితి విషమించడంతో ఆస్పత్రి సిబ్బందికి చెప్పారు. దీంతో మేము నిద్రపోతున్నాం మమ్ములను లేపకండి అని సిబ్బంది ఘాటుగా సమాధానమిచ్చారని దీంతో కాస్త గట్టిగా ప్రశ్నించడంతో నర్సులే నార్మల్ డెలివరీ నిర్వహించారు, అప్పటికే ఆ నవ శిశువు మృతి చెందింది. ఆస్పత్రిలోనే నిద్రిస్తున్న డ్యూటీ డాక్టర్ శ్రీదేవికి నర్సులు తెలియజేశారు. వెంటనే డ్యూటీ డాక్టర్ ఆ శిశువును పరీక్షించి డాక్టర్ రవి కి ఫోన్ చేసి పిలిపించారు. వెంటనే అక్కడికి డాక్టర్ రవి చేరుకొని ఆ నవ శిశు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపించారు, ఆస్పత్రి నర్సుల నిర్లక్ష్యమే నవజాత శిశువు మృతికి కారణమంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ శుక్రవారం ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. ఆస్పత్రిలో పట్టించుకునే వారు లేకపోవడంతో తమ పాప చనిపోయిందని బాధితులు వాపోయారు, డాక్టర్లు అందుబాటులో ఉండి ఉంటే తమ పాప దక్కి ఉండేదని, కానీ వాళ్ళ నిర్లక్ష్యం వల్లే తాను చనిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశువు మృతికి కారణమైన డాక్టర్లు సిబ్బందిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని శిశువు బంధువులు డిమాండ్ చేశారు. కాగా ఆసుపత్రిలో తరచుగా ఇలాంటి ఘటనలే మరెన్నో చోటు చేసుకున్నాయని, ఇక్కడ వైద్యం నిర్వహించే ప్రభుత్వ డాక్టర్లు తమ సొంత లాభం కొరకు ప్రైవేట్ ఆస్పత్రులు , ల్యాబులు పెట్టుకొని అక్రమంగా వేల రూపాయల దండుకుంటున్నారని, నిరుపేద ప్రజలు రోగాల బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే డాక్టర్లు అక్కడ ఉండడం లేదని, పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రతి నెలా పేరెంట్ టీచర్స్ మీట్

విద్యార్థి ప్రగతిపై సమీక్షిస్తారు.

**ప్రతి మూడో శనివారం నిర్వహించాలని ఆదేశం...**

ప్రతి నెల మూడో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెలలో శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీట్ నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే పీటీఎంలో చర్చించాల్సిన వివిధ అంశాలపై ఎస్ఎస్ఏ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎజెండా అంశాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి నివేదికలను అన్ని పాఠశాలల హెచ్ఎంలు మండల వనరుల కేంద్రాల్లో అందజేయాల్సి ఉంటుంది. తరగతుల వారీగా ఈ సమావేశాలను నిర్వహించి ప్రతి విద్యార్థి ప్రగతిపై సమీక్షించాలి. తల్లిదండ్రుల ముందే విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించే దుకు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి. వివిధ అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించు కోవాలి. ప్రతి విద్యార్థి చదువులో కనబరుస్తున్న ప్రతిభ, హాజరు నమోదు, ప్రవర్తన, అలవాట్లు, హోంవర్క్, అసైన్‌మెంట్, వైఖరి, సమస్యలు, వారి ఆసక్తులు గమనించాలి. హాజరు తక్కువైతే తల్లిదండ్రుల సహకారంతో పెంచేందుకు చర్యలు చేపట్టాలి. విద్యాప్రగతిని పరిశీలించి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు సమావేశంలో సలహాలు తీసుకోవాలి.

**ప్రధానోపాధ్యాయులదే బాధ్యత...**

పాఠశాలల్లో ప్రతి నెల పీటీఎం నిర్వహణకు ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. సమావేశం నిర్వహణకు ఒక రోజు ముందు హెచ్ఎం లిఖితపూర్వక సమాచారం ద్వారా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపడంతో పాటు తప్పనిసరిగా హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలి. సమావేశాలను మొక్కుబడిగా నిర్వహించకుండా ఎజెండా అంశాల వారీగా తల్లిదండ్రులతో చర్చించాలి. విద్యా ప్రమాణాల స్థాయి, పాఠశాలల్లో మౌలిక వసతు లు, మధ్యాహ్న భోజనం అమలు తీరు, పౌష్టికాహారం అందేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వంట ఏజెన్సీల పనితీరు, పాఠశాలల్లో పరిశుభ్రత, విద్యార్థులకు మరుగు దొడ్లు, మూత్రశాలలు, తాగు నీటి వసతి తదితర అంశాలపై చర్చించి సరిదిద్దేందుకు తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

1) గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్తుండడంతో ఈ సమావేశాలకు తక్కువగా వస్తున్నారు. ఇవి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేకపోతున్నాయి. ప్రతి ఒక్కరు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

2) అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పీటీఎం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంఈవో కుకుట్ల నర్సింహ పేర్కొన్నారు. తల్లిదండ్రులతో పాటు సమావేశాలకు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు కూడా హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు.

# పచ్చి పులుసే దిక్కు

(మొదటి పేజీ తరువాయి..)

రోజులు గడిచింది. అప్పటి నుండి సరఫరా కాకపోవడంతో చాలా సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలు పచ్చిపులుసు, పుల్ల కూరలతో వండి వడ్డించడం జరుగుతుంది. గత నెల రోజుల నుండి పచ్చి పులుసు, పుల్ల కూరలతో వడ్డించడంతో అవి తినలేక కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు భోజనం చేయడమే మానేశారు. జిల్లాలోని కొన్ని సెంటర్లలో నిల్వ ఉన్న కందిపప్పు, పాలు, గ్రుడ్లను అంగన్వాడీ కార్యకర్తలు ఉపయోగించారు. కా నీ చాలా కేంద్రాల్లో ఇవేవీ నిలువలు లేకపోవడంతో విద్యార్థులను అంగ న్వాడీ కేంద్రాలకు పంపించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు.

**రెండు, మూడు రోజుల్లో సరఫరా చేస్తాం: ఐసిడిఎస్ పిడి సుభద్ర**



జిల్లాలోని అన్ని అంగన్వాడీ సెంటర్లకు రెండు, మూడు రోజుల్లో కందిపప్పు, పాలు, గుడ్లను సరఫరా చేస్తామని ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ధరలు పెరగడంతోనే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. త్వరలోనే అన్ని సమస్యలు తీరిపోయి యధావిధిగా అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తాం.

# పాలకులు ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి

క్యూర్‌హోమియో క్లినిక్ ప్రారంభించిన అనంతరం ఆయన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులు తమ అర్థికబలంతో రాజకీయాలను కలుషితం చేస్తూ నాయకులకు, పాలకులకు సేవాభావం లేకుండా పనిచేయడంతో యువత పెడదారి పడుతుందన్నారు. రాజకీయాల్లో డబ్బే సర్వసంగా భావించిన నాయకులు వాటితోనే అధికారంలోకి రావచ్చు అనే భావన ప్రబలడంతో జాతీయ ఉద్యమం నాటి కాలం కనుమరుగైందన్నారు. పాలకులు మానవహిత కోసం కాకుండా స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేయడంతో అధిపత్యధోరణి ప్రబలుతుందన్నారు. రచయితలు, కవులు అన్ని వ్యవస్థలను చైతన్యపర్చేందుకు తమ కళలను వినియోగించాలన్నారు. సెక్యూలర్ శక్తులందరిని ఏకం చేసేందుకే బిఆర్ఎస్ పార్టీ ఉద్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ప్రముఖకవి సాహితీ విమర్శకులు దాసి సుదర్శన్, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, డాక్టర్ అంబటి సురేందర్‌రాజు, మాలి ధర్మపాల్‌రెడ్డి, కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మారం శ్రీనివాస్, ఎర్రయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**తక్కువ ఖర్చుతో సంపూర్ణ అరోగ్యం: మున్సిపల్ చైర్మన్ భార్గవ్**

హోమియోపతి వైద్యంని అత్యంస్తేతక్కువ ఖర్చుతో సంపూర్ణ అరోగ్యం చేకూరుతుందని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. స్థానిక హౌజింగ్‌బోర్డులో నూతనంగా ఏర్పాటు చేసిన క్యూర్ హోమియోపతి క్లీనిక్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మావుడికి వివిధ రోగాలకు సంబంధించి వాడే మందుల కన్నా హోమియోపతి వైద్యాన్ని వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాగ్గేకారుడు గోరేటి వెంకన్న, డాక్టర్ సురేందర్‌రాజ్, బంటు నగేష్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

నల్లగొండ కలెక్టరేట్, 16డిసెంబర్, ప్రభాతవార్త:

దేవరకొండ నియోజకవర్గంలో పేద ప్రజలకోసం నిర్మిస్తున్న తుది దశలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండల పెండింగ్ పనులు 2 నెలల్లో పూర్తి చేసి లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు రవీంద్ర కుమార్‌తో కలిసి నియోజకవర్గంలోని డబుల్ బెడ్‌రూంల ఇండ్ల నిర్మాణ ప్రగతి ,పోడు భూముల సమస్యలు, ఆర్అండ్ ఆర్ పనులపై సమీక్షించారు. దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు 210 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూంలు పూర్తిచేసి కేటాయించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరిం చారు. దేవర కొండ శాసన సభ్యు లు రవీంద్ర కుమార్ మాట్లా డుతూ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూంల ఇండ్ల నిర్మాణం,మౌళిక వసతులు పూర్తిచేసి లబ్దిదారులకు కేటాయిం చాలని కోరారు. నియోజ కవర్గంలోని కొన్ని గ్రామాల లో హక్కు పత్రాలు ఇచ్చిన వారికి అటవీశాఖ వారు భూమి వద్దకు రానివ్వడం లేదని సమస్య పరిష్కరిం చాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆర్‌డివో, అటవీశాఖ, గిరి జన సంక్షేమ శాఖలు టీంగా ఏర్పడి సమస్య ఉన్న గ్రామా ల్లో సమస్య పరిష్కారం చేయా లని ఆదేశిం చారు. ఆదేవిధంగా నియోజ కవర్గంలోని వివిధ ప్రాజెక్టు నిర్వాసి తులకు సంబంధించి ఆర్అండ్ ఆర్ పనులు వేగవంతం చేయాలని అన్నా రు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఎస్‌డిసి ఆర్ అండ్ ఆర్‌యూ నిట్ 2 రోహిత్ సింగ్ పాల్గొన్నారు.

# 22 ఏళ్లు గడచినా పట్టించుకోరా

ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. ఇప్పటికి పారామెడికల్ విభాగంలో 22 ఏళ్ల నుండి ఒప్పంద పద్ధతిలో డిస్టిక్ సెలక్షన్ కమిటీ సాంక్షన్ అండ్ పోస్టుల్లో రోస్టర్ ప్రక్రియను అనుసరించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా నియమింపబడిన ఉద్యోగులకు కొంత మందికి వయో పరిమితి దాటిపోయే అవకాశముున్నది. రిటైర్‌మెంట్ నాటికి కనీసం క్రమబద్ధీకరణ అవుతుందనే భావిస్తున్న వారికి అందని ద్రాక్షగా మారింది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికే ఉద్యోగుల క్రమబద్ధీకరణ పైలు ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి పొంది వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి వద్ద ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు కార్యక్రమాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను భాగస్వామ్యం చేస్తుండగా వారి సమస్యను మాత్రం పట్టించుకోవటం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 18 నుండి కంటి వెలుగు పథకంను ప్రారంభించనుండగా అందులో సైతం కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర కొనసాగనున్నది. అనునిత్యం వైద్య సేవలకు అంకితమై జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో కరోనా కాలంలో ప్రాణాలకు సైతం తెగించి వైద్య సేవలను అందించిన విషయం తెలిసిందే. ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోగా వారి కుటుంబ సభ్యులు అనాధలుగా మిగిలారు. వైద్య ఆరోగ్య శాఖ దేశ వ్యాప్తంగా అవార్డులను సొంతం చేసుకుంటున్నదంటే ప్రధాన కారణం పారామెడికల్ ఉద్యోగుల పనితనమే అని గుర్తించక తప్పదు. ప్రభుత్వం వద్ద సాంక్షన్ పోస్టుల్లో పని చేస్తున్న జీవో నెంబర్ 16 అర్హత కలిగిన ఉద్యోగులు లాబ్ టెక్నీషియన్, హెల్త్ అసిస్టెంట్, ఫార్మసిస్టులు, నేత్ర వైద్య సహాయకులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెలనెల వేతనాలు సైతం రాకుండా రెండు, మూడు అంతకు ఎక్కువ రోజులకు వేతనాలు వస్తుండటం వలన ఆయా కుటుంబాలు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నాయి. రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ ఉత్తర్వులను వెంటనే జారీ చేయాలని వారు కోరుచున్నారు.

# వేరు శనగలో సమగ్ర యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

వేరు శనగ పంటలో సమగ్ర యజమాన్యా పద్ధతులు పాటిస్తే అధికదిగుబడులు సాదించావచ్చని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు డి. ఆదర్శ్,ఎ. కిరణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హమ్మాదపురం గ్రామంలో వేరుశనగ పంటలను క్షేత్ర పర్యటనలో భాగంగా పరిశీలించి రైతులకు వివిధ సమగ్ర యాజమాన్య పద్ధతులపై సూచనలు సలహాలు అందించారు. వేరుశనగ పంట ప్రస్తుతం పూత దశలో ఉందని ఎకరానికి 200 కేజీల జిప్సం పూత సమయంలో మొదలు దగ్గర వేసి మట్టిని ఎగదొయాలని, తర్వాత ఎటువంటి అంతరకృషి చేయకూడదని తెలిపారు జింక్ లోపిం గమనించినట్లైతే నివారించుటకు 400 గ్రాఖి జింక్ సల్ఫేట్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. రైతులకు చీడపీడల యజమాన్యంపై వివరించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా



పొగాకు లద్దె పురుగు మరియు పెను బంక గుర్తించడం జరిగిందని. వీటి నివారణకు నోవల్యురాన్ 1 మి.లీ. మరియు అసిటామీప్రిడ్ 0.2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదులు, రమేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

*తుంగతుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న స్థానిక శాసనసబ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అని ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్,ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపాడని మళ్లీ మూడోసారి ముచ్చటగా నియోజకవర్గ ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతిరోజు ప్రతినిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు నేను న్నానంటూ భరోసా ఇస్తున్న డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ను వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్. ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి. గోపగాని శ్రీనివాస్. గోపగాని రమేష్. కటకం వెంకటేశ్వర్లు. తో పాటు వివిధ మండలాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్వలోక రక్షకుడిగా అవతరించిన యేసు క్రీస్తు

*పెన్‌పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

సర్వలోక రక్షకుడిగా యేసు క్రీస్తు ఈ భూమి మీద 2022 సంవత్సరాల క్రితమే అవతరించాడని ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవలని ఎంపిపి నేమ్మాది బిక్షం, జెడ్పిటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు. ఈ నెల 25న నిర్వహించే క్రిష్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద క్రైస్తవులకు అందిస్తున్న దుస్తులను మండల కేంద్రంలోని తెలుగు బాపిస్టు చర్చిలో పాస్టర్ల పెల్లోషిప్ ఆధ్వర్యంలో ప్రారంభించి మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మతాలకు కులాలకు సమాన ప్రాతినిధ్యం వహిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకళ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేట పట్టణంలో క్రైస్తవుల సమాధుల తోటకు రూ.40 లక్షల నిధులు కేటాహించి వారి అభివృద్ధి కృషి చేశారని అదేవిదంగా ఆయన సహకారంతో మండల కేంద్రంలో కూడా క్రైస్తవుల సమాధులతోటకు ఎకరం భూమినీ కేటహించనున్నట్లు తెలిపారు గ్రామాల్లో కూడా అదేవిదంగా చేపడతామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు క్రిష్మస్ పండుగను జరుపుకోవాలని కోరారు.



ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జ్ ఎంపీడీవో బాణాల శ్రీనివాసు,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దింగరి యుగేందర్, నాయకులు దాసరి శ్రీనివాసు, ఒగ్గు గోపి,మండల పాస్టర్ల పెల్లోషిప్ అధ్యక్షుడు పేరాల రాజరత్నం,పాస్టర్ల ఇమ్మనుయేలు, ఆంటోనీ, ఒగ్గు సామెల్,మామిడి యేలీషా,రవీందర్, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు, అంగన్వాడి కేంద్రాలకు కుర్చీల వితరణ

*మోతె, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని సర్వారం ప్రాథమిక కోన్నత పాఠశాలకు, అంగన్వాడి కేంద్రాలు 1,2లకు సర్వారం ఎంపీటీసీ మేకల ఉపేంద్ర శ్రీనివాస్ కుర్చీలను వితరణగా అందించారు. దాతకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తం రావు, ఉప సర్పంచ్ నల్లాల శ్రీను, మాజీ సర్పంచ్‌లు బాలాజీ, గురుకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుని కుటుంబానికి సాయం

*రాజపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో ఇటీవల దుబ్బాసి పరమేష్ తండ్రి దుబ్బాసి యాదగిరి మరణించగా శుక్రవారం పరమేశ్‌కు చెందిన తోటి 2004 - 2005 ఎస్‌ఎస్సి బ్యాచ్ స్నేహితులు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పరమేష్‌కు మనోధైర్యాన్ని అందించి కుటుంబాన్ని పరామర్శించారు. సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి స్వామి, దేశ బోయిన ఐలయ్య, జార నాగరాజు, చిత్కూరి కుమార్, పల్లెపాటి కరుణాకర్ ,గుంటి రఘుపతి తదితరులు ఉన్నారు. యాదగిరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.



# ఘనంగా శాసనసభ సభ్యుడు గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు

*నూతనకల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



తుంగతుర్తి శాసనసభ సబ్యుడు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి జెడ్పీటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న ఎంపీటీసీ పన్నాల రామ మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య , ఎంపీటీసీలు గార్డుల రజితలింగరాజు సురకంటి జానమ్మ, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి సర్పంచులు మాతంగి సోమనర్సమ్మ ఎల్లయ్య కొంపల్లి రాంరెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ నాయకులు పన్నాల సైదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్

*అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



తుంగతుర్తి శాసనసబ్యులు డా, గాదరి కిశోర్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం లో శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల జిఖగిఅ దావుల వీర ప్రసాద్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యా సాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామ లింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్, ఉప సర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు కాపా వెంకటేశ్వర రావు, బందెల అర్వపల్లి , బైరబోయిన పెద్దులు, దావుల లింగయ్య, మామిడాల రాజలింగం, సుంకరి వెంకన్న,కొప్పోజు వెంకన్న, మారగొని బిక్షం, పులిచేర్ల ప్రబు, వట్టే వెంకన్న,జిల్లా కిరణ్,కామేశ్వర రావు ,నోముల పుల్లయ్య,గుగిల్ల వేణు,కుంభం వెంకన్న, కుడుపాల రవి, కెలోతు రవీందర్ నాయక్,సంద పృథ్వీ రాజు, బరికే శ్రీను, కుంభం వెంకన్న, వేముల మధు,బర్పటి రాజ్ కుమార్, సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

# ఇంజ నరేష్ స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ, నామ సంకీర్తన

*రాజపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తుడు ఇంజ నరేష్ అయ్యప్ప స్వామి మహా పడిపూజ, నామ సంకీర్తన,పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా అయ్యప్ప మాల ధారణ భక్తులు గ్రామస్తులు పలువురు ప్రముఖులు భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటగా గణపతి పూజ అనంతరం అష్టోత్తరం అభిషేక పూజలు జరిగాయి. పద్దెనిమిది మెట్లపై జ్యోతిని వెలిగించి పూజా కార్యక్రమాలను నరేష్ స్వామి కొనసాగించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు గ్రామంలో అయ్యప్ప స్వామి వారి పల్లకి ఊరేగింపు సేవ, నామ సంకీర్తన కార్యక్రమాలు జరగగా మాలాధారణ భక్తులు నృత్యాలు చేస్తూ స్వామివారి పాటలు పాడుతూ ఉల్లాసంగా పూజలోక పాల్గొన్నారు. కాల్వపల్లి గ్రామంలో శ్రీ స్వామివారి నామస్మరణతో మార్మోగింది.

# వేతన ఒప్పంద జివో విడుదల చేయాలి

### .....ఏఐటియుసి

*చండూరుటౌన్,16డిసెంబర్,ప్రభాతవార్త:*

సివిల్ సప్లైకార్మికులకు ఇచ్చిన హామి ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జివోను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఏఐటియుసి సివిల్ సప్లై కార్పోరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ గోదాం వద్ద నిరసన తెలుపుతూ సమ్మె నిర్వహించారు.ఈ సందర భ్ంగావెంకన్న మాట్లాడుతూ సివిల్ సప్లై కార్మికుల నూతన వేతన ఒప్పందం జనవరి 1వ తేదీనుండి అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ నేటికీ ప్రభుత్వంఅమలు చేయలేదని అన్నారు.గత ఆగష్టు నెలలో రాష్ట్ర కమీషనర్ కార్యాలయంలో ఒప్పదం కుదిరందని, కుదిరిన ఒప్పందం జివో రూపంలో రావాల్సి నా,4నెలలుగా జివో ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ేనేటినుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభమైనట్లు తెలిపారు.ఇప్పటికైనా జివో విడుదల చేసి సమ్మె



విరమించేయాలని కోరారు. జివో విడుదల చేసేవరకు సమ్మె నిరవదికంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు బరిగెల వెంకటేశ్, నల్లగంటి సత్యం, పగిడిమర్రి రవి, బొడ్డు కృష్ణ, బొడ్డు రమేష్; నీకంఠం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుపాముల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

*కేతేపల్లి క్రైం,16డిసెంబర్,ప్రభాతవార్త:*







కేతేపల్లిమండలం ఇనుపాముల విలేజ్ జంక్షన్ వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారి;పై శుక్రవారం మద్యాహ్నాం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.దీనికి సంబందించి కేతేపల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...సూర్యాపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చివెళ్ల ఫణికుమార్ గురువారం తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో హైద్రాబాద్‌లోని వారి బంధువుల రిసెప్షన్‌కు వెళ్లి తిరిగి సూర్యాపేటకు వెళుతున్న క్రమంలో కేతేపల్లి మండలం ఇనుపాముల జాతీయ రహదారిపై ఫణికుమార్ నడుపుతున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను అతివేగంగా ఢీకొట్టడంతో కారు బోల్తాపడి ఫణికుమార్, అతని తల్లి కరుణ(62) అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. ఫణికుమార్ భార్య కృష్ణవేణి,కుమారుడు సాయితరుణ్‌లకు గాయాలయినట్టు తెలిపారు.మృతుని బావ పబ్బిశెట్టి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మండలపూజ

*నల్లగొండ టౌన్,16డిసెంబర్,ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని విశ్వసాయి హాస్పిటల్‌లో శుక్రవారం అయ్యప్ప స్వామి మండల పూజ ఘనంగా నిర్వహించారు.హాస్పిటల్ చైర్మన్ కజ్జెంద యాకర్ కుమారులు శ్రీకాంత్,డాక్టర్ సందీప్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రకాశం బజారులో ఉన్న విశ్వసాయి హాస్పిటల్‌లో అయ్యప్ప మాలధారణ స్వాములతో భజన కార్యక్రమం నిర్వహించారు. గురుస్వామి బాలురాజు, మేడం విశ్వప్రసాద్ శ్రీనివాస్,ఎల్వి కుమార్,బండారు వెంకటేశ్వర్లు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భజన కంజర్ల శ్రీను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడుల్ప పనులు వేగవంతం చేయాలి

### ... ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, 16డిసెంబర్, ప్రభాతవార్త:*



నకిరేకల్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్‌లైటింగ్ ,డివైడర్స్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ రోడ్డు వెడల్పు పనులువేగవంతం చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయ ంతో పని చేయాలని అన్నారు అందరి సహకారంతో నకిరేకల్ పట్టణ సుదరీకరణకు పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

## నేడు గణిత ప్రతిభా పరీక్షలు

*చిట్యాల,16డిసెంబర్,ప్రభాతవార్త:*

గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం రోజున చిట్యాల జెడ్‌పి హైస్కూల్లో గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణమాథ్స్ ఫోరం బాధ్యులు స్వామి,రాంభూపాల్‌లు తెలిపారు.మండలంలోని ప్రతి జెడ్‌పి పాఠశాలల విద్యార్థులు హాజరయ్యేల చర్యలు తీసుకోవాలని అద్యాపకులకు వారు సూచించారు.

## నిర్మల్ జ్యోతి పాఠశాలలో భోజన వితరణ

### .... మరియా నికేతన్ పాఠశాల

*చండూరుటౌన్,16డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలోని స్థానిక మరియా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిస్టర్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్ సిస్టర్ కిరణ్‌కుమారి క్రిస్మస్ పండుగ సందర్భంగా నల్లగొండలోని నిర్మల్ జ్యోతి స్పెషల్ పాఠశాలలోని అంగవైకల్యం,మతిస్థిమితంలేని బాలబాలికలకు గురువారం భోజనసదుపాయం కల్పించి పండ్లు,బిస్కట్లు, చాక్లెట్లు,పంపిణి చేశారు. ముందుగా వారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాలకు క్రిస్మస్ ఫీస్ట్ గిఫ్ట్‌గా నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పండుగ సందర్భంగా ఇలాంటి బాలికలకు సహాయం చేయడం సంతోషకరమని ,ఇలాంటివారికి ప్రతి ఒక్కరూ సహాయం అందించాలని అన్నారు.క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి,సంతోషం,సహాయం ముఖ్య సందేశం ప్రిన్సిపాల్ కిరణ్ కుమారి తెలిపారు.

## పదవీవిరమణ మహోత్సవం

*నల్లగొండటౌన్,16డిసెంబర్,ప్రభాతవార్త:*



నిటిపారుదల శాఖలో గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ విశేష సేవలందించిన చీఫ్ ఇంజనీర్ శ్రీకాంత్ రావు పదవీ విరమణ మహోత్సవం ఆ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సాగర్‌రోడ్‌లో ఉన్న జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు హాజరై శ్రీకాంత్‌రావును శాలువాతో సతీసమేతంగా సన్మానించి, మెమోంటోను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని ఉద్యోగంలోఉన్నప్పుడే పలువురి మన్ననలు పొందినప్పుడే గుర్తింపు ఉంటుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సి అడ్మిన్ అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, వి.అజయ్ కుమార్,ధర్మారావు, డి.శ్రీధర్ దేశ్‌పాండే, వెంకటకృష్ణ, మంగేష్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, రాజరత్నం, శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 19 సిపిఐ కౌన్సిల్ సమావేశం

*చిట్యాల,16డిసెంబర్,ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిట్యాలమండల కౌన్సిల్ సమావేశంఈ నెల 19న స్థానిక లక్ష్మిగార్డెన్‌లో జరుగుతుందని మండల కార్యదర్శి ఎండి అక్బర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, నియోజకవర్గ నిర్మాణ బాధ్యులు లొడంగి శ్రవణ్ కుమార్, హాజరవుతున్నారని,మండల కౌన్సిల్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్ అన్నారు. మండలంలోని ఎలికట్టె గ్రామంలో శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన గోడ ప్రతులను, కరదీపికలను ఆయన ఆవిష్కరించారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు చేయవద్దని, బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొలనుకొండ దశరథ, కార్యదర్శి బోయ ప్రసన్నదేవి, వార్డు సభ్యులు ఎలుగు సైదులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, సరిత, ఆశా వర్కర్లు విజయ, కవిత, నాయకులు జహంగీర్, ఉస్కిల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిని అభివృద్ధిపథంలో నడిపిన ఘనుడు ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఎంపీపీ

*నాగారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనుడు తుంగతుర్తి శాసనసభ్యులు కిషోర్ కుమార్ అని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడుతూ దళితుల బాంధవుడు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అని ఆమె కొనియాడారు. అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడే అలుపెరగని యోధుడని ఆమె అన్నారు. ఆయన ఇలాంటి మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని ఆ దేవుని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గుండ గాని అంబయ్య, ఆర్ఎస్ఎస్ జిల్లా కమిటీ సభ్యులు పొదిల రమేష్, ఎస్సై ముత్తయ్య, బిఆర్ఎస్వి యూత్ మండల అధ్యక్షులు ఈదుల కిరణ్, దొమల బాలమల్లు తరాల ఆంజనేయులు, కుంభం కరుణాకర్ కన్నెబోయిన మల్లేష్, ఇరేటి అంజి, చిప్పలపల్లి సోమయ్య , సుధాకర్, మాల్యాల అశోక్, పేరాల యాదగిరి, బెల్లి నరేష్ కన్నెబోయిన కుమార్ , సుధాకర్ రెడ్డి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16:*

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్ఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ అడెపు నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలో ఎమ్ఎస్‌పీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని గడుసు సైదీష్‌మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ ఈనెల 17, 18 తేదీల్లో ఎమ్ఎస్ఎఫ్ నాయకులు ఎంపీలకు వినతి పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా 19, 20 తేదీల్లో మండల కేంద్రాల్లో మహా దీక్షలకు 21, 22 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయ ముందు మహా దీక్షలను 23వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



కార్యక్రమంలో మడుపు శ్రీనివాస్, గార్లపాటి ప్రసాద్, మద్దిమడుగు నాగరాజు, తరి ఏడుకొండలు, కందుకూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రివ్యూ మీటింగ్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16:*

హాలియా మున్సిపాలిటీలోని ఐటీఐ కాలేజ్ ప్రాంగణంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీ అధ్వర్యంలో రివ్యూ మీటింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బూతో జోడో - యూత్ జోడో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చర్జ్ యడవల్లి వల్లభరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి అదేశాల మేరకు బూత్ జోడో - యూత్ జోడో అనే కార్యక్రమం ప్రతి బూతుకు ఐదుగురు కార్యకర్తలను ఎనోబోల్డ్



చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, మేరావత్ మునినాయక్, ఐతగోని సతీష్‌గౌడ్, భానచందర్‌రెడ్డి, కమతం జగదీశ్వర్‌రెడ్డి, అంజి, విజయ్, అజ్జు, దైదా వృద్వీరెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి

*పెద్దవూర, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*

నైపుణ్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి లావురి బాలు సూచించారు. శుక్రవారం వివిధ పాఠశాలలను తమ పర్యవేక్షణలో భాగంగా సందర్శించి విద్యార్థుల సామర్థాలను పరిశీలించనైనది. అందులో భాగంగా ప్రాధమిక పాఠశాలలైన కొత్తలూర్, తమ్మడపల్లి, శిర్సనగడ్ల, పెద్దగూడెం, జడీ ప్రెహెచ్ఎస్, చింతపల్లి, పెద్దవర మొదలగు



పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో విద్యాబోధన జరుగుతున్న విధానమును పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా తగు విధంగా ప్రత్యేక బోధన చేస్తూ మండలాన్ని ముందు వరసలో నిలపాలని కోరారు. కావున ఉపాధ్యాయులందరూ పాఠశాల సమయంలో పాఠశాలలోనే తప్పక విధినిర్వహణలో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, పార్వతి, సిఆర్‌పిలు శంకర్, వెంకటయ్యలు, ఉపాధ్యాయులు ఎన్.వెంకట్‌రెడ్డి, రాములు, సుధాకర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పెరటి సాగును ప్రోత్సాహించాలి



*త్రిపురారం,డిసెంబర్ 16 ప్రభాతవార్త*

రైతులకు అదనపు అదాయంతో పాటు అరోగ్యానిచ్చే పెరటిసాగును ప్రోత్సాహించాలని కంపసాగర్ కృషి విజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక కృషివిజ్ఞానకేంద్రంలో పోషకాహార పెరటితోటల పెంపకం-సేంద్రియ పద్ధతిలో కూరగాయాల సాగు శిక్షణ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కలుషితమైన వాతావరణంలో ప్రజలు రోగాలభారినపడుతున్నందున వాటిని అధిగమించేందుకు సేంద్రియ పద్ధతిలో అకుకూరలు, కూరగాయల సాగును చేపట్టడంతో పాటు వాటి మార్కెటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. అంతకు ముందు ఉద్యానశాస్త్ర హిమబిందు మాట్లాడుతూ రైతులు సేంద్రియ పదార్థాలైన పంచగవ్య, జీవామృతం, గణజీవామృతం, బ్రహ్మాస్త్రం తదితర వాటి తయారీ ఉపయోగాలపై మహిళల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళా రైతుల అభిప్రాయాలు, అనుభావాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు టి.భరత్, ఎస్.పల్లవి,



## కేంద్ర కమిటి సభ్యులుగా రంగారెడ్డి

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



అకిలభారత రైతు సంఘం కేంద్రకమిటి సభ్యులుగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం అయన తెలిపిన ప్రకారం ఈనెల 13 నుండి 16 వరకు కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయ మహాసభల్లో వివిధ రాష్ట్రాల నుండి వెయ్యిమంది ప్రతినిధులు సభకు హాజరైనట్లు తెలిపారు. కేంద్రకమిటి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రంగన్న ఎన్నిక పట్ల సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, రాంమూర్తి, శశిధర్‌రెడ్డి, అయూబ్‌ఖాన్, పరుశురాములు, ఎండి అంజద్, వినోద్‌నాయక్, వరలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా అయ్యప్పస్వాముల మండల పూజ

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

పట్టణంలోని అశోక్‌నగర్‌లో అయ్యప్పదేవాలయంలో శుక్రవారం మహా మండల పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల నడుమ స్వామి వారి ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, అలయకమిటి శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావులు దీపాలు వెలిగించి మెట్ల పూజ చేశారు. పెద్ద సంఖ్యలో మాలదారులు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు-జయ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), పెద్ది శ్రీనివాస్‌గౌడ్, అయిల్ శ్రీనివాస్, వింజం



## కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్‌గా వెంకట్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16:*



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం నల్లగొండ జిల్లా చైర్మన్‌గా హాలియా మున్సిపాలిటీ బీఅర్ఎస్ ఫ్లోర్ లీడర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్‌రెడ్డిని నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వర్రా వెంకట్‌రెడ్డికి జిల్లా చైర్మన్‌గా పూర్తి బాధ్యత అధికారాలను కల్పిస్తూ కౌన్సిల్ సభ్యుల కోసం నిరంతరం పని చేయాలని అభినందిస్తూ జిల్లా చైర్మన్‌గా బాధ్యతలను అప్పగించినట్లు తెలంగాణ రాష్ట్ర మున్సిపాల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ రాముునాయక్ తెలిపారు.

## బీజేపీ ప్రభుత్వాన్ని 2023 ఎన్నికల్లో ఓడగొడతాం



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16:*

దేశ వ్యాంగా బీసీలకు తీవ్రవ అన్యాయం చేయచూస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఓడగొడతామని బీసీ యువజన సంఘటం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకలు అంజనేయులుయాదవ్ అన్నారు. శుక్రవారం హాలియాలో బీసీ విద్యార్థి యువజన సంఘాల అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జనాభా దామాషా ప్రకారం 55 శాతం న్యాయమైన రిజర్వేషణ్ల డిమాండ్లను కేంద్ర మంత్రి రాజ్యసభలో తోసిపుచ్చడం సరిదకాదన్నారు. రిజర్వేషన్ సాధించే దిశగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో బొడ్డు వెంకట్, మోర మధు, నకినబోయిన సతీష్, జోగు రమేష్, పిల్లి వెంకటేశ్వర్లు, ఓరోజు శ్రీనివాసచారి, అన్నెబోయిన కొండల్, మంజుల, రామదాసు, లాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ టీమ్‌కు ఎంపికైన లక్ష్య స్కూల్ విద్యార్థులు



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16:*

మంచిర్యాలలో నిర్వహిస్తున్న 32వ అంతర్ జిల్లా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య పాఠవాలకు చెందిన ఎన్.మనోజ్, ఎన్.ఉదయ్‌లు ఎన్నికైనట్లు పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎన్నికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల పట్ల కూడా అసక్తి చూపించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎన్.సతీష్, ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి రవి, పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు న్యూకిడ్స్ విద్యార్థుల ఎంపిక

*పెద్దవూర, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*



మంచిర్యాల జిల్లాలో జరగబోయే 32వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలకు నల్లగొండ జిల్లా జట్టు తరపున న్యూకిడ్స్ పబ్లిక్ స్కూల్ పెద్దవూర బాలబాలికలు వి.బ్రహ్మం, ఎన్.వెంకటేష్, దీపిక, పావనిలు ఎంపికైనట్లు పిఈటి రమేష్ తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులను అబ్బాస్ ఎడ్యూకేట్ సోసైటీ చైర్మన్ షేక్ అబ్బాస్ అభినందించి మాట్లాడుతూ న్యూకిడ్స్ పబ్లిక్ స్కూల్ నుంచి నలుగురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు. ఎంపిక అయినటువంటి క్రీడాకారులను వి.బ్రహ్మ అనే క్రీడాకారుడు జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తారని తెలియజేశారు. క్రీడాకారులు అందరూ మంచి ప్రతిభ చూపించి జిల్లా జట్టుకు ప్రధమస్థానం సాధించడంతో పాటు జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావాలని

# హమాలీల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## హమాలీల అర్ధనగ్న ప్రదర్శన

*కోదాడ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హమాలీల జీవితాలతో చెలగాటమాడుతుందని, సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సివిల్ సప్లయ్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారం మూడవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా హమాలీలు అర్ధనగ్న ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జనవరి 1, 2022 నుండి ప్రభుత్వం పెంచిన హమాలీ రేట్ల జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమా లీలు చాలీచాలని రోజు వారీ వేతనాలతో కుటుంబాలను గడుపుతున్నారన్నారు. పెంచిన వేతనాలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐతో పాటు జీవిత భీమా సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశాలలో కార్మికుల విశ్రాంతి కొరకు చెట్లను నాటాలని, మరుగుదొడ్లను నిర్మించాలని, పరిశుభ్రమైన వాటర్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ యూని యన్ జిల్లా కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు, పందిరి బుచ్చయ్య, లింగస్వామి, బొడ్డు వెంకన్న, ఎల్లయ్య, జానయ్య, గిరి వెంకటేశ్వర్లు, నరేష్, శ్రీను, లింగస్వామి, సైదులు, యాదయ్య ు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*మర్రిగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మునుగోడు నియోజకవర్గంలో సిపిఐ పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 98 సంవత్స రాలు పూర్తి అయిన సందర్భంగా ఈ నెల 26న పెద్ద ఎత్తున పార్టీ ఆవిర్భావ కార్యక్రమాలు



నిర్వహించాలన్నారు. తెలంగాణలో బిజెపి అధికారం చేజిక్కించుకోవడానికి కుట్రలు చేస్తుం దని, అదే జరిగితే బిజెపి మతతత్వ రాజకీయాల నుండి రానున్న రోజుల్లో తెలంగాణ నష్టపోవడం ఖాయమన్నారు. అలాంటి పార్టీని తెలంగాణలో అడుగు పెట్టకుండా రాష్ట్రానికి రక్షణ కవచంగా మనం నిలబడాలని సూచించారు. అందు కోసమే మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు కొండ్రెడ్డి గిరి, ఇస్కిళ్ల మహేందర్, ఆకుల రఘుమయ్య, ఎరుకలి యాదయ్య, వేముల సత్తయ్య, ఆయా గ్రామాల గ్రామశాఖ కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేహదారుడ్య పరీక్షలు



*నల్లగొండ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన పోలీస్ దేహదారుడ్య పరీక్షల్లో భాగంగా శుక్రవారం 8వ రోజు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో కొనసాగాయి. 8వ రోజు కమ్యూనికేషన్, డ్రైవర్లకు నిర్వహించిన పరీక్షలకు 1233 మంది అభ్యర్థులు పాల్గొనాల్సి ఉండగా 858 మంది హాజరయ్యారు. వీరిలో 212 మంది అర్హత సాధించారు. జనవరి 4వ తేదీ వరకు అభ్యర్థులకు దేహదారుడ్య పరీక్షలు నిర్వహిస్తారు.

## గాదరి కిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్‌రెడ్డి

*నాంపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



*నాంపల్లి, ప్రభాతవార్త*

ఉస్మానియా ఉద్యమ కిరీటం, తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ జన్మదినం సందర్భంగా మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి శుక్రవారం హైద్రాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన ్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా కృషి చేయాలి



*నిడమనూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా రఘువీర్‌రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వల్లభరెడ్డిని మేరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రా ష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు అధైర్యపడకుండా పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, విశ ్వనాధుల రాణి రమేష్, లక్ష్మీనారాయణ, దయాకర్‌రెడ్డి, పోలే రవి, మధు, బాలరాజు, సందీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పర్తి ఉపసర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



*మునుగోడు, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ పులకరం సైదులుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. శుక్రవారం నల్లగొండ ఆర్డీవో జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మాన్ని ప్రవేశపెట్టారు. పాలకవర్గంలోని ఎనిమిది మంది వార్డు సభ్యులకు గాను ఏడుగురు వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానం నివేదికలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి నివేదించిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని సమావేశంలో సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎస్ఐ, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*శాలిగౌరారం, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్వి, బిఆర్ఎస్వైల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, జడ్పీటీసి ఎర్ర రణీల, సొసైటీ చైర్మన్ తాళ్లూరి మురళి, కట్ట వెంకటరెడ్డి, మామిడి సర్వయ్య, గంట శంకర్, మహేశ్వరం వెంకన్న, దాసరి వెంకన్న, చౌగాని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రుద్రమదేవి అంత్యక్రియలు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే గడ్డం రుద్రమదేవి అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో విదేశాల్లో ఉంటున్న ఆమె కుమార్తె డాక్టర్ రాధికారెడ్డి, అల్లుడు డాక్టర్ ప్రశాంత్‌రెడ్డిలు వచ్చిన తరువాత అంత్యక్రియలు నిర్వహించారు. నాయకులు, బంధువులు, అభిమానుల కడసారి దర్శనం కోసపం ఆమె భౌతికకాయాన్ని రామగిరిలోని వారి నివాసంలో ఉంచారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, పాల్వాయి స్రవంతి, పాశం నరేష్‌రెడ్డి, భోదనం వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. రుద్రమదేవి సహచర ఎమ్మెల్యే, విశాఖపట్నం మాజీ ఎమ్మెల్యే అల్లు భానుమతి తన సహచరురాలి మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## యువతి వివాహానికి ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రాచమల్ల యాదయ్య, పద్మల కుమార్తె వివాహానికి ముందుగానే గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 10 వేలను శుక్రవారం ట్రస్టు సభ్యులు యువతికి ఆర్థిక సహాయంగా అ ందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, దోటి భిక్షం, అంతటి వెంకన్న, నడింపల్లి గోపాల్, ట్రస్టు సభ్యులు మర్రి అశోక్‌కుమార్, మందుగుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి భాదిత కుటుంబానికి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 10 వేల నగదును గ్రామ మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు అంజదేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జనపాల సైదులు, దోటి భిక్షం, అంతటి వెంకన్న, ట్రస్టు సభ్యులు అశోక్‌కుమార్, జనపాల జానయ్య, శ్రీనివాస్, మర్రి రమేష్ పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి మహా ప

*మునుగోడు, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మునుగోడులో హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పడి వెలిగించి అనంతరం పాలకూరి నర్సింహ ఆధ్వర్యంలో మహా పడిపూజకు వచ్చిన అయ్యప్ప దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు యాదయ్య, పోలేపాక వెంకన్న, రాపోలు విశ్వేశ్వర్, మధు, జగన్, లింగస్వామి, రమాశంకర్, హరిబాబు, నరేందర్, శ్రీనివాసాచారి, మల్లేష్, పద్మారావు, దోటి శేఖర్, జక్కలి కృష్ణ,

## ధనుర్మాస పూజలు ప్రారంభం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో నేటి నుండి జనవరి 14 వరకు నిర్వ హించే ధనుర్మాస ఉత్స వాలలో భాగంగా శుక్ర వారం పూజా కార్యక్ర మాల ను ప్రారంభించారు. ఆలయ పూజారి ఇరు వంటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార ్యక్రమాలను నిర్వహించారు. ధనుర్మా స ఉత్స వాల సందర్భంగా ఈ నెల 23న అభిషేకము, సర్వఆభరణ అలంకారం, సాయంత్రం గాజులపూజ, 30న స్వామివారికి అభిషేకము, పుష ్పఅలంకారము, సాయంత్రం తామరపూలతో పూజ, జనవరి 1న ఆంగ్ల సంవత్సరా ది, జనవరి 2న ముక్కోటి ఏకాదశి, ఉత్తరద్వారదర్శనం, లక్షతులసి పూజ, 6న నవగీతా అలంకారం, సాయంత్రం లక్షదీపోత్స వం, 11న కుడారై ఉత్స వం, 108 గంగాళములతో పాయసన్న నివేదన, 14న గోదారంగనాథుల దివ్య కళా ్యణ మహోత్స వ కా ర్యక్రమాలకు ఏర్పాట్లు చేసింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాల ని ఆలయ కమిటి కోరింది.

## కావేరికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్థిక సహాయం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన పిల్లలమర్రి కావేరి చికిత్స కోసం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఉపాధా ్యయులు, కాంప్లెక్ స ఉపాధ్యాయులు దాతల సహకారంతో సేకరించిన రూ.90వేలను శుక్రవారం మున్సిప ల్ చైర ్మన్ జయబాబు కావేరి తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధా ్యయులు ఎల్.శ్రీనివాసరావు, ఉ పాధ్యాయులు నర్సి ంహారావు, శౌరి, రషీద్‌ఖాన్, ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మేళ్ళచెరువులో కేర్ హాస్పటల్‌ను సీజ్ చేసిన వైద్యాధికారులు

మేళ్ళచెరువు డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో నిబంధనలు పాటించకుండా అనుమతులు లేని ప్రైవేట్ కేర్ హాస్పటల్‌ను జిల్లా వైద్యాధికారి జానయ్య సీజ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల వైద్యాధికారి డా.ప్రేమ్‌సింగ్, డా.కృష్ణయ్యతోపాటు పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

మేళ్ళచెరువు డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాసఉత్స వములు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యా యి., ఈ సందర్భంగా విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, గోమాతపూజలు, అఖండ దీపారాధన, పంచామృతాబి షేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినా ధుని లక్ష్మినర్సి ంహాచారు ్యలు, ప్రసాదాచార్యులు, భానుకిరణ్‌శర ్మ, రంగభట ్టరాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, పెద్దసంఖ్యలో భక్త ులు పాల్గ ొన్నారు.

## ఈనెల 18న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18న ఆదివారం ఉదయం 11 గంటలకు ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎండివో శంకరయ్య శుక్రవారం తెలిపారు. ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## కావేరికి మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ఎన్‌టిఆర్‌నగర్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రిని, తమ్ముడిని కో ల్పోయి తీవ్ర గాయాల పాలై హైద్రా బాద్‌లోని మాక్స్ కూ ్యర్ హాస్ప టల్‌లో చికిత్స పొందు తున్న పిల్లలమర్రి కావేరిని శుక్రవారం హుజూ ర్‌నగర్ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి పరామర్శించి నేనున్నాను అధైర్యపడవద్దని మనోధైర్యాన్ని కల్పించారు. కావేరి ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని సూచించా రు. కావేరి చికిత్సకై ఎలాంటి ఆందోళన చెందవద్దని, అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా కల్పించారు.

## టిఆర్ఎస్‌లో చేరిన 200 యాదవ కుటుంబాలు

మేళ్ళచెరువు డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం 200 యాదవ కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి అందరినీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు టిఆర్ఎస్ క్రియాశీలక సభ్యత్వంపొందాలని కోరారు. టిఆర్ఎస్‌లో సభ్యత్వం పొందిన వారికి రూ.2లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని తెలి పారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిళ్లప ల్లి శంకరరెడ్డి, జనిగ సైదులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, శంకర్, గురుస్వామి, బుర్రా రాజా, వీరనాగరాజు,సు ంకరబోయిన శివతోపాటు పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

తిరుమలగిరి డిసెంబర్ 16 ప్రభాతవార్త



తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాల్టీకేంద్రం లోని తెలంగాణ చౌరస్తా వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండలపార్టీ అధ్య క్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమ ంలో మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు ఇమ ్మడి సోమనర్స య్య, సామాంజనేయులు, ప్రవీణ్, సందీప్, మూల అశోక్‌రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మాజీ సర్పంచ్ పేరాల రామారావు మృతి

వేములపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



మండలంలోని ఉమ్మడి ఆమనగల్లు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, ఎల్20లిఫ్ట్ చైర్మన్ లక్ష్మిదేవిగూడెం గ్రామానికి చెందిన పేరాల రామారావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. మంచికి మారుపేరుగా నిలిచి అందరితో అప్యాయంగా మెలిగి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలబడి గ్రామపంచాయతీలోని నిరుపేద కుటుంబాలకు అండదండలు అందించిన రామారావు కన్నుముశారనే వార్తతో ఆమనగల్లు, లక్ష్మిదేవిగూడెం గ్రామపంచాయతీలోని విషాదఛాయలు అలుముకున్నాయి.

**ఆమనగల్లు గ్రామ మొదటి సర్పంచ్ పేరాల రామారావు:**

ఆమనగల్లు గ్రామానికి చెందిన దేశ్‌ముఖ్ గడ్డం లక్ష్మారెడ్డి ఆశీస్సులతో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన రామారావు అనంతరం గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికలలో సర్పంచిగా పోటీచేసి అఖండ విజయం సాధించి మొట్టమొదటి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఖ్యాతి పొందారు. అలనాటి సిపిఎం పార్టీ కురువృద్ధుడు, సిపిఎం పార్టీ శాసనసభ పక్షనేత నకిరేకల్ ఎమ్మెల్యే న ర్రా రాఘవరెడ్డి సహాయసహకారాలతో ఆమనగల్లు గ్రామపంచాయతీ అభివృద్ధికి తనవంతు కృషి చేసి ప్రజల హృదయాల్లో చెదరని తనదైన ముద్ర వేశారు.అవాసప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్, మంచినీరు, ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాలు ఆయన కాలంలోనే జరిగాయి. ప్రస్తుతం పేరాల రామరావు ఎల్20లిఫ్ట్ చైర ్మన్ కొనసాగుతున్నారు.

**పేరాల రామారావు మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి:**

ఉమ్మడి ఆమనగల్లు గ్రామపంచాయతీ మొట్టమొదటి సర్పంచ్, ప్రస్తుత ఎల్20లిఫ్ట్ చైర్మన్ పేరాల రామారావు మృతి పట్ల శాసనమండలి చైర ్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ మున్సి పల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.మోసిన్‌అలీ, జడ్పీటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, సల్కునూరు పిఏసిఎస్ చైర్మన్ గడ్డం స్వరధర్‌రెడ్డి, వేములపల్లి, మాడ్గులపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్యయాదవ్, షేక్ మౌలాలి, వెంకటేష్‌లతోపాటు పలువురు నాయకులు, మృతుని కుమారుడు ఆమనగల్లు మాజీ సర్పంచ్, మిర్యాలగూడ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పేరాల కృపాకర్‌రావుకు ఫోన్ చేసి సంతాపం వ్యక్త ం చేశారు.

## ఏకపక్షంగా పార్టీ పదవులు ప్రకటించుకోవడం హాస్యాస్పదం

దామరచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త



పార్టీ కోసం నిత్యం పని చేస్తున్న వారిని కాదని తనకు తానుగా నియోజకవర్గ ఇంఛార్జ్ పదవి ఇచా ్చరంటూ అల్గుబెల్లి అమరేందర్‌రెడ్డి ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఎంపిటిసిలఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి అన్నారు. శుక్రవారం దామరచర్లలో సర్పంచ్ బంటు కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత కొ న్ని సంవత్స రాలుగా ఎలాంటి కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గొనకుండా ఉన్న అమరేందర్‌రెడ్డి ఇంఛార్జ్‌నంటూ ప్రకటించుకోవడం కార్యకర్తల మనో భావాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఒకవైపు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలు పని చేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని ప్రకటించి నప్పటికీ ఎలక్షన్ల అపుడు మాత్రమే కనపడే అమరేందర్‌రెడ్డి చేసిన ప్రకటన కరెక్ట్‌కాదన్నారు. కార్యకర్తలకు క్షమాపణ చెపా ్పలన్నారు. ఈ కార్య క్రమంలో నాగునాయక్, ఓరు ్స వెంకటేశ్వర్లు, డాక్టర్ సదానదం, గాలం వెంకన్న,రాయికింది కోటయ్య, దుర్గా ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో ప్రతి నెలా పేరెంట్స్ టీచర్స్ మీట్ సమావేశాలు

## విద్యార్థుల సమగ్ర ప్రగతిపై సమీక్ష

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి నెలా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల సమగ్ర ప్రగతిపై సమీక్షిస్తున్నారు. ఇటీవల ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించి తరగతుల వారీగా ప్రతి విద్యార్థి ప్రగతిపై సమీక్షిస్తారు.

**ప్రతి మూడో శనివారం నిర్వహించాలని ఆదేశం...**

ప్రతి నెలా మూడో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెలలో శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీట్ నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే పీటీఎంలో చర్చించాల్సిన వివిధ అంశాలపై ఎస్ఎస్ఎ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎజెండా అంశాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి నివేదికలను అన్ని పాఠశాలల హెచ్ఎంలు మండల వనరుల కేంద్రాల్లో అందజేయాల్సి ఉంటుంది. తరగతుల వారీగా ఈ సమావేశాలను నిర్వహించి ప్రతి విద్యార్థి ప్రగతిపై సమీక్షించాలి. తల్లిదండ్రుల ముందే విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి. వివిధ అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పరం చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలి. ప్రతి విద్యార్థి చదువులో కనబరుస్తున్న ప్రతిభ, హాజరు నమోదు, ప్రవర్తన, అలవాట్లు, హోంవర్క్, అసైన్‌మెంట్, వైఖరి, సమస్యలు, వారి ఆసక్తులు గమనించాలి. హాజరు తక్కువైతే తల్లిదండ్రుల సహకారంతో పెంచేందుకు చర్యలు చేపట్టాలి. విద్యాప్రగతిని పరిశీలించి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు సమావేశంలో సలహాలు తీసుకోవాలి.



**ప్రధానోపాధ్యాయులదే భాధ్యత...**

పాఠశాలల్లో ప్రతి నెలా పీటీఎం నిర్వహణకు ప్రధానోపాధ్యాయులు భాధ్యత వహించాల్సి ఉంటుంది. సమావేశం నిర్వహణకు ఒక రోజు ముందు హెచ్ఎం లిఖితపూర్వక సమాచారం ద్వారా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపడంతో పాటు తప్పనిసరిగా హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలి. సమావేశాలను మొక్కుబడిగా నిర్వహించకుండా ఎజెండా అంశాల వారీగా తల్లిదండ్రులతో చర్చించాలి. విద్యాప్రమాణాల స్థాయి, పాఠశాలల్లో మౌళిక వసతులు, మద్యాహ్న భోజనం అమలు తీరు, పౌష్టికాహారం అందేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వంట ఏజెన్సీల పనితీరు, పాఠశాలల్లో పరిశుభ్రత, విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగు నీటి వసతి తదితర అంశాలపై చర్చించి సరిదిద్దేందుకు తల్లిదండ్రుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

1) గ్రామీణ నేపధ్యం ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్తుండడంతో ఈ సమావేశాలకు తక్కువగా వస్తున్నారు. ఇవి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేకపోతున్నాయి. ప్రతి ఒక్కరు ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూడాలని హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

2) అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పీటీఎం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంఈవో కూకుట్ల నర్సింహ పేర్కొన్నారు. తల్లిదండ్రులతో పాటు సమావేశాలకు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు కూడా హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## యువతి వివాహానికి ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రాచమల్ల యాదయ్య, పద్మల కుమార్తె వివాహానికి ముందుగానే గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్



ట్రస్టు ఆధ్వర్యంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి సమకూర్చిన రూ. 10 వేలను శుక్రవారం ట్రస్టు సభ్యులు యువతికి ఆర్థిక సహాయంగా అ ందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, దోటి భిక్షం, అంతటి వెంకన్న, నడింపల్లి గోపాల్, ట్రస్టు సభ్యులు మర్రి అశోక్‌కుమార్, మందుగుల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి భాదిత కుటుంబానికి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన రూ. 10 వేల నగదును గ్రామ మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు అంజదేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జనపాల సైదులు, దోటి భిక్షం, అంతటి వెంకన్న, ట్రస్టు సభ్యులు అశోక్‌కుమార్, జనపాల జానయ్య, శ్రీనివాస్, మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



బాలలను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన గోడ ప్రతులను, కరదీపికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యల వలన ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతుందని, సంతానం కలగని దంపతులు చట్టబద్దంగా దత్తత తీసుకోవాలని, ఆడపిల్లలను ఎవరైనా వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలని, బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించడం తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, కార్యదర్శి ఉప్పునూతల నర్సింహ, కన్వీనర్లు ఇందిర, బూర్గు అరుణ, ప్రధానోపాధ్యాయులు జానకి, డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, మేడి వీరస్వామి, నర్రా రాములమ్మ, మునుగోటి భాగ్యలక్ష్మి, సుమలత, మాధవి, పద్మ, జాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్ అన్నారు. మండలంలోని ఎలికట్టె గ్రామంలో శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన గోడ ప్రతులను, కరదీపికలను ఆయన ఆవిష్కరించారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు చేయవద్దని, బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొలనుకొండ దశరథ, కార్యదర్శి బోయ ప్రసన్నదేవి, వార్డు సభ్యులు ఎలుగు సైదులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, సరిత, ఆశా వర్కర్లు విజయ, కవిత, నాయకులు జహంగీర్, ఉస్కిల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### -మాడ్గులపల్లి మండల పశువైద్యాధికారి డా.ఆర్.వినయ్‌కుమార్





దాతల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాడ్గులపల్లి మండల పశువైద్యాధికారి డా.ఆర్.వినయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం చెర్వులపల్లి గ్రామంలో మిర్యాలగూడకు చెందిన దుర్గా మెడికల్ యజమాని రామారావు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్యసేవలను సా ్థనిక సర్పంచ్ బొర్రాజు సైదమ్మసైదులుయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 73 పాడి పశువులకు వివిధ రకాల వైద ్య పరీక్షలు చేయడంతో ఆటు గర్భకోశ వా ్యధి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు పశువులకు సంభవించే వివిధ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డా.యశ్వంత్, డా.మిర్యాల సందీప్‌కుమార్, డా.మేగ్యానాయక్, సిబ్బంది జెవివో శ్రీలత, జయమ్మ, గోపాలమిత్రలు రవి, శోభన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిద్ధార్థ

*వేములపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:*



వేముల పల్లి మండల కేంద్రానికి చెందిన శిరస నగండ్ల సాయిలు(70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస ్కర్‌రావు తనయుడు యువనేత, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ శుక్రవారం వేములపల్లి చేరుకుని సాయిలు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్, బిఆర్ఎస్ మండల కార్యదర ్శి దైద జాన్సన్, వార్డు సభ్యులు షేక్ లతీఫ్, యాసిన్, పాల్వాయి సుధాకర్, రాచూరి చంటి, రాచూరి కిషోర్, పగిళ్ల ప్రభాకర్, మాలి దామోదర్‌రెడ్డి, నల్లగంతుల నాగభూషణం, నాగవెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి శంకర్‌నాయక్

*దామరచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్‌పారీ ్ట అధ్యక్షులు కేతావత్ శంకర్‌నా యక్ పరామర్శించారు. మండలంలోని జైత్రాం తండా గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అడావత్ బాబు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఎలాంటి ప్రాణాపాయం జరగనప్పటికీ వంట సామాగ్రి, పట్టాదారు పాస్‌పుస్తకాలు సర్వం కోల్పోయారు. విషయం తెలుసుకున్న శంకర్‌నాయక్ బాధితులకు భరోసా కల్పించి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాలని, పునరావాసం కల్పించడంతోపాటు అతని పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించాలంటూ ఆర్డీవోను

# సారూ మాకు బస్సుసౌకర్యం కల్పించరూ

## విద్యార్థుల ఆవేదన..
## నిత్యం ఏడు కిలోమీటర్ల నడక

**బొమ్మలరామారం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

సారూ మాకు బస్సు సౌకర్యం కల్పించరూ... అని బోయినిపల్లి గ్రామపంచాయతీలోని ఆవాస గ్రామమైన చందుతండా విద్యారు ్థలు వేడుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ప్యారారం నుండి బోయినిపల్లి, చందుతండా, సోలిపేట్ హైస్కూల్ విద్యార్థులు చీకటిమామిడిలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తారు. నిత్యం బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్యారారం, బోయినిపల్లి, చందుతండా విద్యార్థులు నడక దారిన స్కూలుకు వచ్చి చదువుకుని తిరిగి వళ్తారు. ఉదయం సమయంలో రానుపోను వాహనాలపై లిఫ్టులపై స్కూల్ వద్ద దిగి సాయంత్రం సమయంలో విద్యార్థులు నడక దారిన తమ గ్రామాలకు చేరుకుంటారు. అసలే చలికాలం కావడంతో 5.30 గంటలలోనే చీకటికమ్ముతుంది. ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలతో నిత్యం సాయంత్రం సమయాల్లో నడక దారిన గమ్యం చేరుకోవాల్సి వస్తుందని బిక్కు బిక్కుమంటూ బయంబయంగా నడుచుకుంటూ వెళ్తామని విద్యార్థులు చెబుతున్నారు. తామే స్కూల్‌కు వచ్చే టైకుం కాకున్నా స్కూల్ నుండి తిరిగి వెళ్లే సమయానికైనా బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రయివేట్ వాహనాన్ని సమకూర్చే నిదులు తమ వద్ద లేవని వారు ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో ఇదే మండలంలోని హాజీపూర్ గ్రామంలో బస్సు సౌకర్యం లేక ఒక విద్యార్థిని లిఫ్టుపై వెళ్లి పరలోకానికి వెళ్లిన సంఘటన జరిగింది. అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నాయకులు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యారు ్థలు వేడుకుంటున్నారు.





**తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి...**

చీకటిమామిడి నుండి తిమ్మాపూర్ వరకు బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని కాంగ్రెస్ నాయకులు తుంకి మహేష్ డిమాండ్ చేశారు. నిత్యం విద్యార్థులు ఎవరో తెలియని వాహనాలపై లిఫ్టులద్వారా తమ గ్రామానికి చేరుకుంటున్నారని వారిని చూస్తే బయమేస్తుందని మండలంలో మరో సంఘటన జరగకముందే బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్యారారం వరకు బస్సు ఉందని, అది ఉదయం 7 గంటల ప్యారారం వచ్చి హైదరాబాద్ నుండి సాయంత్ర 5.30కి తిరిగి వస్తున్నా సోలిపేట నుండి ప్యారారం వరకే వెళ్తుందని, అట్టి బస్సు తిమ్మాపూర్ వరకు వేయాలని డిమాండ్ చేశారు. నాయకులు, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

బాలలను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన గోడ ప్రతులను, కరదీపికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యల వలన ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతుందని, సంతానం కలగని దంపతులు చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని, ఆడపిల్లలను ఎవరైనా వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలని, బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించడం తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, కార్యదర్శి ఉప్పునూతల నర్సింహా, కన్వీనర్లు ఇందిర, బూర్గు అరుణ, ప్రధానోపాధ్యాయులు జానకి, డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, మేడి వీరస్వామి, నర్రా రాములమ్మ, మునుగోటి భాగ్యలక్ష్మి, సుమలత, మాధవి, పద్మ, జాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మొక్కుబడి ఎజెండాలతో మమా అనిపిస్తున్న అధికారులు

### గాడితప్పుతున్న సర్వసభ్య సమావేశ లక్ష్యాలు
### ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రజాప్రతినిధులు

**గుండాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

ప్రతీ మూడు మాసాలకు ఒకసారి మండలస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సర్వసభ్య సమావేశం అధికారుల అలసత్వంతో పక్కదారి పట్టిస్తున్న వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా మూడు మాసాలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలను ఎజెండా రూపంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అందించాల్సి ఉంది. ఇందులో సుమారుగా 20 శాఖల అధికారులు నివేధికలు అందాల్సి ఉంది. ఇందులో కొన్ని శాఖల అధికారులు మాత్రమే సమగ్రమైన వివరాలతో ఎజెండాలు అందిస్తే మరికొన్ని శాఖల అధికారులు అస్పష్టమైన వివరాలతో నివేధికలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు సైతం లేకపోలేదు. రేపు నిర్వహించే సర్వసభ్య సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, విద్యాశాఖ, రెవెన్యు, రోడ్లు, భవనాల శాఖ, అటవి, ఆప్కారి శాఖ నివేధికలు సభ్యులకు అందించే ఎజెండా అంశాలు అందించిన దాఖలాలు లేవు. కాగా మూడు మాసాలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో కీలకమైన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసి, కోఆప్షన్ సభ్యులతో పాటు, ఎంపి, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, శాసన మండలి సభ్యులు, మార్కెట్ చైర్మన్ ఇతర జిల్లా ఉన్నతాధికారులు విధిగా పాల్గొనాల్సి ఉంది. ఇటువంటి ప్రాదాన్యత కలిగిన సర్వసభ్య సమావేశానికి కీలకమైన శాఖల అధికారులే ఎజెండా నివేధికలు ఇవ్వకపోవడమే కాకుండా కిందిస్థాయి అధికారులను పంపిస్తున్నారని, తాము సమావేశంకు హాజరైతే ఏమి ప్రయోజనం ఉంటుందని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నివేధికలు ఇచ్చే శాఖలో తమపరిధిలో గడిచిన మూడు మాసాల నుండి ఏమేమి అభివృద్ధి పనులు చేపట్టామో వివరించే వివరాలతో పాటు సిబ ్బంది ఖాళీల వివరాలు, బడ్జెట్ ఖర్చులు, ప్రగతి నివేధికలు వివరించాల్సి ఉండగా సాదా సీదా అంశాలు అ ం ది స్తున్నారు. ప్రభుత్వం ప్ర తిష్ ్టత్మకంగా నిర్వహిస్తున్న క ళ్యాణలక్ష్మి లబ్దిదారులు ఎంతమంది దరఖాస్తులు చేసుకున్నారో, ఎ ం త మందికి చెక్కులు మ ంజూరయ్యాయో, ఎంతమంది లబ్దిదారుల వివరాలు పరిశీలనలో ఉన్నాయో కనీసం గౌరవ సభ్యులకు వెల్లడించలేకపోతున్నారు. అలాగే పశువైద ్య శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యు, ట్రాన్స్‌కో, విద్యాశాఖలో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారో, ఎన్ని ఖాళీలు ఉన్నాయో వాటి పర్యవేక్షణలో ఏయే ప్రగతి పనులు కొనసాగుతున్నాయో వివరించాల్సి న పరిస్థితులు ఉన్నాయి. ఇట్టి శాఖలు ఎజెండా అంశాల్లో ఇటి ్ట వివకాలు పొందుపర్చలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అదిగమించేందుకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఏ మేరకు అమలు జరుగుతుందో మండల సభ్యులకు సమగ్ర నివేదికల ద్వారా వివరించాల్సి న అధికారులు మొక్కుబడి నివేధికలు ఇచ్చి తమను అగౌరవ పరిచే తరహాలో కొన్ని శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఇదే విషయంపై తాము పలు మార్లు ఎంపిపి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని రేపట్టి సమావేశంలోనైనా సమగ్ర వివరాలతో వచ్చి సభ్యులు లేవనెత్తే సమస్యలకు పరిష్కార మార్గాలు వెల్లడించకపోతే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. మొక్కుబడి వివరాలతో వస్తే బాద్యులపై చర్యలు తీసుకునేలా స్థానిక ఎంపిపి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. సర్వసభ్య సమావేశం లక్ష్యాలకు అనుగుణంగా కిందిస్థాయి సిబ్బంది పంపకుండా ఆయా శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరై సభ్యులు లేవనెత్తే సమస్యలకు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ందే.



# దుర్వాసనపై చర్యలు తీసుకోవాలని ఏసిపికి వినతి

**భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

గత వారం రోజులుగా కెమికల్ కంపెనీలు వదులుతున్న వాయు కాలుష్యతో భీమనపల్లి గ్రామంలో దుర్వాసన బరించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపద్యంలో శుక్రవారం సర్పంచ్ కంటె రాములు ఆద్వర్యంలో ఏసిపి ఉదయ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోతిగూడెం, మెహర్‌నగర్ గ్రామ శివారులోని కెమికల్ కంపెనీలు సాయంత్రం 6 కాగానే వదులుతున్న విషవాయువులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామంలోని ప్రజలు ఈ వాయువులతో తలనొప్పులు, వాంతుల లాంటి వ్యాధులకు గురవుతున్నారని వెంటనే సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడల శివరాంరెడ్డి, నాయకులు ఆదిమూలం శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి

**గుండాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

గుండాల మండలం సూద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల పోరాట సమితి ఆద్వర్యంలో ఎండిఓ శ్రీనివాస్‌రావు వినతిపత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం నిమిత్తం సుద్దాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సుద్దాల పోరాట సమితి గూడ మదుసూదన్‌గౌడ్, దంతూరి మల్లయ్య గౌడ్, బద్దుల శ్రీనివాస్, దేవిరెడ్డి సంజీవరెడ్డి, ఎగమాటి జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

కోదాడ రూరల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అల్ట్రాటెక్ సిమెంట్ వారి సహకారంతో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత పల్లెలన్నీ క్రమక్రమంగా ప్రగతిపథంలో పయనిస్తున్నాయన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామపంచాయితీ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు వీలుగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను మంజూరు చేయడంతో పాటు డంపింగ్ యార్డులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లలో సాధించాల్సిన అభివృద్ధిని కేవలం ఎనిమిదేళ్లలోనే సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, సర్పంచ్‌లు శెట్టి సురేష్‌నాయుడు, సైదా, ఎంపిటిసి



శంకరశెట్టి కోటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు అబ్దుల్, మాజీ సర్పంచ్ బాబూరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శేషు, తిరుపతయ్య, సుబ్బారావు, అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం రాజేష్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వేడుకలు ప్రారంభం

నడిగూడెం, డిసెంబర్ 16 (ప్రభాతవార్త

మండలంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయాల్లో శుక్రవారం ధనుర్మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. జనవరి 14 వరకు నిత్యం వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో అత్యంత వైభవంగా ప్రారంభించారు. గోదాదేవికి వస్త్రాలంకరణ చేశారు. అభిషేకాలు నిర్వహించారు. సహస్ర నామ స్తోత్ర, తిరుప్పావై కార్యక్రమాలను చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అభిషేకాలు, సహస్రనామ స్తోత్ర కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదాదేవి కృపకు పాత్రులయ్యారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## అలుగుపై కాజ్‌వే నిర్మించాలి

నడిగూడెం, డిసెంబర్ 16 (ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం చౌదరి చెరువు అలుగు నుండి కలకోవ గ్రామానికి వెళ్లాలంటే ఇబ్బందులు కలుగుతున్నాయి. చెరువు నిండినప్పుడు అలుగులో నీరు నిల్వ ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ ఏడాది ఎక్కువగా వర్షాలు పడడంతో నీరు అలుగు పోసే వద్ద నిల్వ ఉండడంతో కలకోవ తదితర గ్రామాలకు ప్రయాణం ఇబ్బందిగా మారింది. కాజ్‌వే నిర్మిస్తే తప్ప రాకపోకలకు ఇబ్బంది తొలగని పరిస్థితి. అంతే కాకుండా నడిగూడెం నుండి కలకోవ, మాధవరం, సూర్యాపేట తదితర గ్రామాలకు వెళ్తుంటారు. నీరు నిల్వ ఉండడంతో బరాఖత్‌గూడెం, మునగాల వెళ్లి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. నీరు నిల్వ ఉంటే ద్విచక్రవాహనాలు వెళ్లలేవు. కాజ్‌వే నిర్మించాలని ప్రజలు చేస్తున్న విజ్ఞప్తులు అమలుకు నోచుకోవడం లేదు. అధికారులు స్పందించి కాజ్‌వే నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## పాత్రికేయులంతా సభ్యత్వ నమోదు పొందాలి

మునగాల, డిసెంబర్ 16 (ప్రభాతవార్త

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు, పలు పత్రికా రంగాల్లో మండల రిపోర్టర్లుగా కొనసాగుతున్న పాత్రికేయులందరూ సభ్యత్వ నమోదు పొందాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంగెపు నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాస్‌ఫోటో, ఆధార్ కార్డు, జిరాక్స్ తీసుకుని రావాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారంతో పూర్తి అవుతుందని తెలిపారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నడిగూడెం, డిసెంబర్ 16 (ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానికంగా శుక్రవారం క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పండుగల్లో భాగస్వామ్యమవుతూ ఘనంగా నిర్వహించుకునేలా కృషి చేస్తుందన్నారు. ఏసుప్రభు కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలు, మతాలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, తహసీల్దార్ నాగేశ్వరరావు, నాయకులు ప్రసాద్, ఆంజనేయులు, చంద్రయ్య, ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.

## జర్నలిస్టులకు సభ్యత్వం శ్రీరామరక్ష లాంటిది

మునగాల, డిసెంబర్ 16 (ప్రభాతవార్త



జర్నలిస్టులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ సభ్యత్వం శ్రీరామరక్ష లాంటిదని నియోజకవర్గ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల హరికిషన్ అన్నారు. పలు పత్రికల్లో మండల స్థాయి జర్నలిస్టులుగా కొనసాగుతున్న జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు పత్రాన్ని అందజేసి మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి త్వరలోనే పరిష్కార మార్గంలో రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రెస్‌క్లబ్‌లకు అతీతంగా ప్రతి జర్నలిస్టు సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంగెపు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణ, కోశాధికారి వల్లోజు శివకుమార్, కందిబండ హరీష్, ఎల్పి రామయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

కోదాడ రూరల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త




మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో పశువుల్లో గర్భకోశ వ్యాధుల చికిత్స, వంధ్యత్వ నివారణ, దూడలలో నట్టల నివారణ కొరకు ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యరరాల సుశీల బెంజిమెన్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 35 గర్భకోశ వ్యాధుల పశువులకు, 70 పశువులకు ఉచితంగా చికిత్స చేసి అవసరమైన రూ. 20 వేల మందులను పంపిణీ చేశారు. దూడలకు నట్టల నివారణ మందులను తాపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యరమాల క్రాంతికుమార్, వార్డు సభ్యులు చిగురుపాటి సుధాకర్, మండల పశు వైద్యాధికారి నాగేంద్రబాబు, యర్రవరం, కాపుగల్లు, చిలుకూరు, నల్లబండగూడెం పశు వైద్యాధికారులు సురేంద్ర, వీరారెడ్డి, పోటు వెంకటేశ్వరరావు, నాయని శ్రీను, కళ్యాణం ప్రసాద్, తేజావత్ చిన్నా, బట్టు కోటేశ్వరరావు, పశు వైద్య సిబ్బంది, నాయకులు, పశు పెంపకందారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఎస్పీ మహిళా ఉపాధ్యక్షురాలిగా రేష్మ నియామకం



కోదాడ టౌన్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త

పట్టణానికి చెందిన షేక్ రేష్మను బిఎస్పీ నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ నియోజకవర్గ కన్వీనర్ వెంపటి నాగమణి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రేష్మ మాట్లాడుతూ బహుజనవాదం ప్రాముఖ్యతను మైనార్టీ మహిళలకు తెలియపరుస్తూ బిఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని, అదే విధంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్‌కు, జిల్లా మహిళా కన్వీనర్ యర్రమళ్ల నాగమణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

కోదాడ టౌన్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ యువకులకు సీసీటీవీ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టేట్ బ్యాంకు ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సంచాలకులు రఘుపతి తెలిపారు. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల నిరుద్యోగ గ్రామీణ యువకులకు సీసీ టీవీ సర్వీసింగ్‌లో 13 రోజుల పాటు ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యాలతో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. 18-45 సంవత్సరాల మధ్య ఉండి 10వ తరగతి పాసైన నిరుద్యోగ గ్రామీణ యువకులు ఎస్‌బిఐ, ఆర్సెటీ రాంనగర్, నల్లగొండలో ఈ నెల 19వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9701009265 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

**అనంతగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాయిలి వారు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాయిలి వారి దాతృత్వంతో నిర్మిస్తున్న కళావేదిక శంఖుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై శ ంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి మన ఊరు మన బడి పథకం కింద వేల కోట్ల రూపాయల బడ్జెట్ మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని, మన ఊరు మన బడి ప్రణాళికలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంతో కమిటీని ఏర్పాటు చేసి దాతలను పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తుందన్నారు. గ్రామంలోని ఉన్నత విద్యావంతులు పాఠశాలల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి పాయిలి వారిని ఆదర్శంగా తీసుకుని అన్ని గ్రామాల ప్రజలు విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. దాతల కృషిని తెలంగాణ ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందన్నారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదన్నారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని, దాతలు ఏర్పాటు చేసిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ కోటేశ్వరరావు, నాయకులు విశ్వేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు, కళావేదిక దాతలు వెంకటేశ్వరరావు, గురుస్వామి,



సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు మల్లిఖార్జున్‌రావు, వెంకటనారాయణ, అంజయ్య, రామారావు, రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాల పర్యవేక్షణ పటిష్టంగా నిర్వహించాలి

**భువనగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

వసతిగృహాల పర్యవేక్షణ పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతిగృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మంధిరంలో ఎస్సి,ఎస్టి,బిసి మైనార్టీ సంక్షేమ వసతి గృహాల, గురుకులాల నిర్వహణ తీరును హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి 21, ఎస్టి 8, బిసి 19, మైనార్టీ 3, సంక్షేమ హాస్టళ్లు 16 ఉన్నాయని, వీటిపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. వసతిగృహాల పరిసరాలు కిచన్, టాయిలెట్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మెస్ కమిటి సూచనల మేరకు బోజనాలు అందించాలని తెలిపారు. తప్పనిసరిగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని వారికి తమ పిల్లలు ఏ విధంగా ఉంటున్నది, ఏ విధంగా చదువుతున్నది అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు బయటికి వెళ్లినా, వచ్చినా తప్పనిసరిగి మూమెంట్ రిజిస్ట్రార్‌లో నమోదు చేయాలని, బయట వ్యక్తులు, తల్లిదండ్రులు వచ్చినా సరే విద్యార్థులను కలిసేందుకు ఐడీలను ధృవీకరించుకోవాలని అన్నారు. స్థానిక పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ



నిబంధనలు కచ్చితంగా పాటించాలని, విద్యార్థుల సంక్షేమమే ముఖ్యమని అన్నారు. ఏసిపి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హాస్టల్‌లో విజిటర్స్ రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్టి సంక్షేమ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, ఎస్సి అభివృద్ధి అధికారి జైపాల్‌రెడ్డి, వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన కూలీరేట్ల ఒప్పంద జీఓను అమలు చేయాలి

**భువనగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

సివిల్ సప్లయి హమాలీ కార్మికులు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన కూలీ రేట్ల ఒప్పంద జిఒను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటియుసి ఆద్వర్యంలో జరుగుతున్న సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మెను 3వ రోజు కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో భువనగిరి ఎంఎల్ఎస్ పాయింట్ గోడౌన్ వద్ద రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా కమిటి మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హమాలీ కార్మికులు పూల మాలలు వేసి ఆరికి మద్దతు తెలిపి 3 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే నేటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. వెంటనే అధికారులు స్పందించి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించి పెంచిన కూలీ రేట్ల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికుల నిరవదిక సమ్మెకు జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని



తెలిపారు. ఈ కార ్యక్రమంలో రేషన్ డీలర్స్ సుర్వి వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్, పిట్టల అశోక్, రమేష్, మధురవాణి, హమాలీ సంఘం నాయకులు మామిండ్ల సత్యనారాయణ, చొప్పరి సత్తయ్య, కృష ్ణయ్య, రాజు, గణేష్, జగన్, జహంగీర్, శ్రీను, రాములు, కృష్ణ పాల్గొన్నారు.

# ఏఐజి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**బొమ్మలరామారం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

ఏఐజి వైద్య సేవలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మైలారం సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్ అన్నారు. శుక్రవారం మైలారం గ్రామంలో ఏఐజి హాస్పిటల్ వారు మెగా హెల్త్‌క్యాంపులు నిర్వహించి రూ.10 వేల టెస్టులను ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులు ఇచ్చి అత్యవసరమైతే తమ హాస్పిటల్‌లో వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ స పిఎన్ రావు, సుభంకర్, అరవింద్, శిరిష, గ్రామ కార్యదర్శి ప్రమీళ, వార్డు మెంబర్లు, ఆశ రవ్కర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

**మునగాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రేపాల గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వరికెల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని గ్రామశాఖ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యదర్శిగా మెరుగు లింగయ్య, కోశాధికారిగా గండు వీరబాబు, కమిటీ సలహాదారుడిగా బెజవాడ శ్రీను, రావులపెంట సురేష్, బత్తుల నవీన్, సోమపంగు సాయిరాం, బెజవాడ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు బెంచీల బహూకరణ

**మునగాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 20 వేలు విలువ చేసే 10 బెంచీలను శుక్రవారం బహుకరించినట్లు ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావులు తెలిపారు. ఈ సందర్బంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి అండగా ఉంటామని, భవిష్యత్‌లో ఇంకా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమతి, లక్ష్మి, రామ్మూర్తి, ఆఫీస్ సిబ్బంది కిషోర్, ఫౌండేషన్ సభ్యులు బారి వెంకన్న, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాగిరెడ్డికి ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**మునగాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో శుక్రవారం పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆ సంఘం వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరిపెడ బంగ్లాకు చెందికు చెందిన ఫాస్టర్ రెవ డా.ఎన్ అమృతిరెడ్డి క్రిస్మస్ సందేశం అందించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్యాండిల్ లైట్ సర్వీస్‌ను సంస్థ అధ్యక్షుడు సామ్యూల్‌సన్ ఎంతో ఘనంగా నిర్వహించారకు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, అబ్రహం, రాజేష్, శామ్యూల్, ప్రభాకర్, ఉదయ్, లూకా, హానోకు, ప్రకాష్, అభిలాష్, పండు, పరిశుద్ధరావు, కరుణ, వన్‌వే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరి

**మోత్కూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలోని వెంకటేశ్వరా కాలనీలో ప్రసిద్ధిగాంచిన వెం క ట ేశ్వరస్వామి ఆలయంలో గు రువారం రాత్రి గుడి తాళాన్ని పగులగొట్టి స్వామివారి వెండి కిరీటాన్ని సుమారుగా 1.5 కిలోల వెండిని ఎత్తుకెల్లినట్లు మోత్కూర్ ఎస్సై జానకీరాంరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేజిన్నర వెండితో పాటు ఆలయంలో ఉన్న ఇత్తడి వస్తువులు, సిసి టీవిలు, డివిఆర్‌లను గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెల్లారని ఇట్టి విషయంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

**భువనగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

లెప్రసీ సర్వేలకు పారితోషికం ఇవ్వాలని, స్కూటమి డబ్బాలను ఆశాలతో మోపించవద్దని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ దీపక్‌తివారికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డిలు హాట్లాడుతూ ఇంటి ఇంటికి తిరిగి లెప్రసీ సర్వేలను చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని కానీ సర్వేలు చేస్తున్న ఆశాలకు అదనపు పారితోషికం ఇవ్వడంలేదని, ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న ఆశాలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కూటమి, తెమడ డబ్బాలు ఆశాలతో మోపించే విధానం రద్దు చేయాలని, ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఆశాల సమస్యలు



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా కార్యదర్శి కనగోని లలిత, బొల్లెపల్లి పిహెచ్‌సి అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు పుష్ప, నాయకురాలు జమున, అలివేల, ప్రమీల, అనిత, జయమ్మ, పావని, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

---

## గవర్నర్‌చే గోల్డ్ మెడల్ అందుకున్న యాస సురేందర్‌రెడ్డి

**భువనగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ తోడ్పాటుతో 2019,20,21 సంవత్సరాల్లో వరుసగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం నిర్వహించడంతో రెడ్‌క్రాస్ రాష్ట్ర అద్యక్షురాలు, రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతులమీదుగా జిల్లా రవాణా శాఖ అధికారి యాస సురేందర్‌రెడ్డికి గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో దర్బార్ హాల్‌లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో గోల్డ్ మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు, జిల్లాలోని వాహనదారులు, యువకులు, స్వచ్ఛంద కార్యకర్తల తోడ్పాటుతో మెగా రక్తదాన శిభిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆపదలో ఉండగా ప్రాణదానం చేసేందుకు రక్తదాన శిభిరాలు ఎంతో ఉపయోగపడ్డాయని వారి ప్రాణాలు నిలిపాయని వివరించారు. ఈ ఉత్సాహంతో భవిష్యత్‌లో మరిన్ని రక్తదాన శిభిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తోడ్పాటు అందించిన రవాణా శాఖ




అధికారులతో పాటు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్ర, సిఈఓ మదన్‌మోహన్, సెక్రెటరీ జవర్నర్ సురేందర్ మోమన్ తదితరులు పాల్గొన్నారు.

---

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

**బొమ్మలరామారం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

అంగరంగ వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ మండల కేంద్రంలోని రామాలయ గుడి వద్ద గురుస్వాములు సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, బేతాల లక్ష్మణ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అయ్యప్పల స్వాముల సామూహిక మహాపడిపూజను పెండెం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో మొదలై సుబ్రమణ్య స్వామికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 18 కళశాల పూజ నిర్వహించారు. స్వామివారికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. 18 మెట్ల మహాపడిని వెలిగించారు. అయ్యప్పస్వాములు మరియు భక్తులతో బొమ్మలరామారం గ్రామ ప్రాంతమంతా అయ్యప్పనామస్మరణ మారుమోగింది. అనంతరం స్వామిలందకీ తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, గ్రామ బాగుకోసం ఈ పూజలు నిర్వహించామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎనగండ్ల సుధాకర్, గురుస్వాములు రాంపల్లి బాస్కర్, రాచర్ల నాగరాజు, దాసరి సాయి, ఎలబోయిన విశ్వనాథ్, మునగాల వెంకటచారి, మునగాల గోపిచారి, రాజు చారి, పారింగుల నవీన్, రాంపల్లి వెంకటేశ్, రాంరెడ్డి,



చింటు, సురేష్, అనుసత్యం, రవి, మదు, ప్రభాకర్‌రెడ్డి, రాము, పత్తిపాటి ఆనంద్, మడిగ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా ఎమ్మెల్యే గాధరి కిషోర్ జన్మదిన వేడుకలు

**అడ్డగూడూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల శాఖ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అంతేకాకుండా పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, గాదరి కిషోర్ అభిమానులు మండల కేంద్రానికి చేరుకుని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్‌చేసి మిటాయిలు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అడ్డగూడూర్ నూతన మండలంగా ఏర్పాటుచేసి అభివృద్ధి పరంగా ముందుకు తీసుకుపోతున్న ఎమ్మెల్యే జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని ఏర్పాటు చేసి రక్తదాన శిభిరంలో సుమారు 80 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల



జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజి ఏఎంసి చైర్మన్ మహేందర్‌నాథ్, తెరాస మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, యువజన విభాగం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, అయోధ్య, దేవగిరి, విద్యాసాగర్, పరుషరాములు, జనార్ధన్‌రెడ్డి, బాలెంల త్రివేణి, మహిళా నాయకులు వీరలక్ష్మి, వినోద తదితరులు పాల్గొన్నారు.

---

## కాలబైరవుడి ఆలయ నిర్మాణంలో భాగమవ్వటం అదృష్టం

**భువనగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరిజిల్లా సైదాపురం గ్రామ పరిధిలోగల గోశల ఆవరణలో కాలబైరవుడి దేవాలయ ప్రారంభం సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ్ పెద్దల కోరిక మేరకు కాశి తర్వాత అంతటి ప్రతిష్టాత్మక దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా రూ.4 లక్షలు ఇవ్వడం తన అదృష్టమన్నారు. ఇంత గొప్ప దేవాలయాన్ని భక్తుల సౌకర్యార్థం యాదగిరిగుట్ట ప్రాంతంలో నిర్మించడం గొప్ప విషయం అని అన్నారు. పీఠాధిపతి శివ నాగేంద్ర సరస్వతి గూడూరు నారాయణరెడ్డిని ఆశీర్వదించి కాలబైరవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు బోధానంద స్వామి, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు ముస్లింల అన్నదానం

**భువనగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



మండలంలోని అనంతారం గ్రామంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దండబోయిన బాల్‌రాజ్ యాదవ్ సన్నిదానంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి.అక్బరుద్దిన్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల సాయి, సింగిరెడ్డి భరత్‌రెడ్డి, సుదామోహన్‌రెడ్డి, మచ్చ మల్లేశ్ గౌడ్, చిక్కల ఐలయ్య, మొగుళ్ల బాస్కర్‌రెడ్డి, బొబ్బల నరేందర్‌రెడ్డి, గుండెగల్ల వెంకటేశం, పల్లెపాటి నరేందర్, గుమ్మల గణేష్, బొడ్డు కుమార్ యాదవ్, మచ్చ భరత్, గుర్రం నవీన్‌రెడ్డి, ప్రణయ్, లెంకలపల్లి కిషోర్ గురుస్వామి పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల క్షేత్రపర్యటన

**అడ్డగూడూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

మండలంలోని మంగమ్మగూడెం సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు శుక్రవారం సామాన్య శాస్త్రం ఉపాద్యాయులతో కలిసి క్షేత్రపర్యటనకు వెళ్లి వ్యవసాయంలో భాగమైన వరినాట్ల పనులను పరిశీలించారు. వరినాట్లు ఎలా వేయాలో వరినాట్లు వేస్తున్న కూలీలతో కలిసి విద్యార్థులు నాట్లు వేశారు. వ్యవసాయంలో ఉండే కష్టసుఖాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వడ్లు పండించి బియ్యం రూపంలో రైతులు దేశానికి ఆహారం అందిస్తున్నారని, రైతులేనిదే రాజ్యంలేదని, రైతే ఈ దేశానికి ఆదారమని విద్యార్థులు రైతు కష్టాన్ని గుర్తించి వ్యవసాయం పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# డ్రమ్‌సీడర్‌తో పెట్టుబడి తగ్గుతుంది అధిక దిగుబడి వస్తుంది

*మోత్కూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*




డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిపైరు సాగుచేయడం వల్ల అధిక దిగుబడి వస్తూ పెట్టుబడి ఖర్చు బారీగా తగ్గుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి టి.గోపినాథ్ తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని మర్రి రాములు అనే రైతు డ్రమ్‌సీడర్‌తో సాగుచేసిన వరిపైరును పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్‌లో విత్తన మోతాదు 8 నుండి 12 కిలోలు తగ్గుతుందని, వరినాటుకయ్యే ఎకరానికి రూ.5000 ఖర్చు సంపూర్ణంగా తగ్గుతుందని, తద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి బారీగా పెరుగుతుందని ఆయన తెలిపారు. డ్రమ్ సీడర్ పద్ధతిలో కలుపు సమస్య ఉంటున్నందున కలుపు నివారణ చర్యలు చేపట్టాలని విత్తిన మూడు నుండి ఐదు రోజుల మద్యకాలంలో పైరజో సల్ఫ్యూరాన్ ఇథైన్ 80 గ్రాములు అర లీటర్ నీటిలో కలిసి 20 కేజిల ఇసుకలో కలుపుకుని చల్లుకోవాలని సూచించారు. డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిపైరు సాగుచేయాలనుకున్న రైతులు స్వల్పకాలిక రకాలను మరియు ఏపుగా పైరు పెరుగుటకు అవకాశం ఉన్న పోశక ఎరువులను తగ్గించి వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మర్రి రాములు, వ్యవసాయ విస్తరణ అధికారి జె.సైదులు, రైతులు సోమయ్య, బాస్కర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన విఆర్‌ఏలు

*అడ్డగూడూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*

ఉద్యోగ రిత్యా చేయాల్సిన పనులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వివిద రకాల పనులను విఆర్‌ఏలతో చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం విఆర్‌ఏలు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఇటీవల కామారెడ్డి జిల్లా విఆర్ఏ సురేందర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో నైట్ డ్యూటి చేసి విళుతూ రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. నిబంధనలకు విరుద్దంగా ఆర్ అండ్ బి టెస్ట్ హౌజ్‌లో విఆర్ఏ పనితనం ఉండదు. అయినా ప్రభుత్వం జాబ్‌చార్ట్‌లో లేని విధులు చేయిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటుందని విఆర్ఏ జేఏసి జిల్లా కన్వీనర్ దాసరి వీరన్న ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. గ్రామాల్లో ఉండి విధులు నిర్వహించడం తప్ప ఇష్టానుసారంగా అధికారులు, ప్రభుత్వం పనులు చేయించుకోవడం సరికాదని, ఇటీవల విఆర్‌ఏల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామిలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు మేకల యాదగిరి, బందెల వీరస్వామి, అంజనేయులు, పూలమ్మ, యాదగిరి, మల్లేశ్, స్వామి, బాలస్వామి, నరేష్, చంద్రమౌళి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి

*అడ్డగూడూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన రారోజు నాగలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో నిరుపేద కుటుంబం రోడ్డున పడిందని అభిమానుల ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించి నిరుపేద నాగమణి కుటుంబానికి రూ.50 వేలను తమ అభిమానుల ద్వారా పంపిణి ఆదుకున్నారు. ఆమెకు ముగ్గురు చిన్నారులు ఉండడంతో వారి చదువులకు అవసరమయ్యే ఖర్చులు బరిస్తానని హామి ఇచ్చినట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటి సభ్యులు ఇటుకాల చిరంజీవి కుటుంబసభ్యులకు రూ.50 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య, లింగాల నర్సిరెడ్డి, బోర యాదగిరి, కడారి రమేష్, బొమ్మగాని సైదులు, డిరేపాక గ్రామ శాఖ అధ్యక్షులు పరుషరాములు, కొండంపేట గ్రామశాఖ అద్యక్షులు ఇటుకాల సుదర్శన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మారుశెట్టి మల్లేశ్, బైరెడ్డి సందీప్‌రెడ్డి, ఎండి.షకీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ జన్మదిన వేడుకలు

*మోత్కూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*




మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మండల టిఆర్ఎస్ కమిటి మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, బిఆర్ఎస్ స్టూడెంట్ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న ఆద్వర్యంలో వేరు వేరు కార్యక్రమాల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్ల పంపిణి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవరి, వైస్ ఎంపిపి బుషిపాక లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, పొడిచెడు సర్పంచ్ పేలపూడి మదు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు తీపిరెడ్డి మేగారెడ్డి, మర్రి అనీల్, మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, మహిళా జిల్లా నాయకురాలు దబ్బెటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి, పరుషరాములు, టిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న టిడిపి నాయకుడు

*భూదాన్‌పోంచపల్లి రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*



పోచంపల్లి పట్టణంలోని గాంధినగర్‌కు చెందిన టిడిపి జిల్లా నాయకుడు గుండ్ల రాంచంద్రం(45) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని బార్య తెలిపిన వివరాల ప్రకారం అతని బార్య రోహిని మల్లెపల్లి మండలంలో ప్రభుత్వ ఉపాద్యాయురాలిగా పనిచేస్తుంది. ఆమె నల్లగొండలోని తమ ఇంటిలో ఉంటూ ప్రతీరోజు విధులు నిర్వహిస్తుంది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా గుండ్ల రాంచంద్రం పోచంపల్లిలోని తన స్వంత ఇంటిలో ఉంటూ వ్యాపారం నిర్వహిస్తున్నాడు ఈ నెల 14న భూదాన్ పోచంపల్లిలో వారి బందువుల ఇంటిలో జరిగిన వివాహ వేడుకలకు బార్యభర్తలు ఇద్దరూ హాజరై అదేరోజు బార్య రోహిణి తిరిగి నల్లగొండకు వెల్లింది. మరుసటి రోజు విందుకు గుండ్ల రాంచంద్రం హాజరయ్యారు. అదేరాత్రి భర్తకోసం ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో ఉదయం మళ్లి రాంచంద్రంకు ఫోన్ చేయగా స్పందించకపోవడంతో ఇంటి పక్కన వారికి ఫోన్ చేసి వాకబు చేసింది. పక్కింటి వారు తలుపులు తెరిచి చూడగా గుండ్ల రాంచంద్రం ఉరివేసుకుని మృతిచెంది ఉన్నాడు. తన భర్త మరణానికి ఇతర స్త్రీతో అక్రమ సంబందమే కారణమని రోహిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు పోచంపల్లి ఇంచార్జ్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ బజ్యా నాయక్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# మతాశిశు ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి

*వలిగొండ, డిసెంబర్ 16 ప్రభాతవార్త :*

మాతాశిశు ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కలిగించడం కోసం శుక్రవారం సభ ద్వారా జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మండలంలో వలిగొండలో రెండవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, బాలింతలు బిడ్డకు మొదటి వెయ్యి రోజులు చాలా ప్రాముఖ్యమైనవని, మెదడు అభివృద్ది వేగంగా ఉటుందని, బిడ్డ పోషకాహారలోపానికి గురికాకుండా తల్లి తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు తమపేరును వీలైనంత త్వరగా నమోదు చేయించుకోవాలని, రెండు టిటి ఇంజక్షన్‌లు వేయించుకుని 4వ నెల నుండి ఐరన్ మాత్రలు రోజుకు ఒకటి చొప్పున డెలివరి వరకు 180 మాత్రలు వేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో 4 చెకప్‌లు విధిగా చేసుకోవాలని, సాదారాణ ప్రసవం అయ్యేట్లు చూసుకోవాలని, ప్రతీ గర్భిణి బిడ్డ ఎదుగుదల గురించి టీపా స్కానింగ్ సెంటర్ ఏరియా ఆస్పత్రిలో ఉచితంగా స్కానింగ్ చేయడం జరుగుతుందన్నారు. ముర్రుపాలు శిశువుకు చాలా ముఖ్యమని పుట్టిన గంటలోపు పట్టాలని వివరించారు. అలాగే పిల్లలను అంగన్వాడి తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో డెలివరి అయిన తల్లులను, ప్రభుత్వ పాఠశాలకు పంపే తల్లులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసి కుందారపు యశోధ కుమార్, వార్డు సభ్యులు



రాపోలు వరలక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి చాగంటి శైలజ, సూపర్‌వైజర్ గోద దనమ్మ, అంగన్వాడి టీచర్‌లు జి.బాల విజయ, బి.వసంత, సిహెచ్ సబిత, కె.నాగరాణి, గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు.

## అయ్యప్పస్వాములకు ముస్లింల అన్నదానం

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 16 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో అయ్యప్పస్వాములకు మండల కేంద్రానికి చెందని మజీద్ కమిటి ద్వారా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు అయ్యప స్వాములకు అన్నదానం చేశారు. మత సామరస్యాన్ని చూపించిన ముస్లింల నిర్ణయం .మైనార్టీ విభాగం అధ్యక్షులు మహ్మద్ అజీముద్దిన్, నాయకులు అబ్జల్, జమాల్, సలీం, ఖలీల్, మజీద్, షానూర్, కరీం, హైమద్, షఫి ఉన్నారు.

## క్రీడాకారులకు దుస్తువుల పంపిణి

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 16 ప్రభాతవార్త :*

క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన స్థానిక హైస్కూల్ క్రీడాకారులకు మోత్కూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ క్రీడా దుస్తువులును పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కోరే బీరప్ప, ఉపాద్యాయ బృందం ఉన్నారు



# పండుగల్లో ప్రభుత్వ భాగస్వామ్యం

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మోతె, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పండుగల్లో భాగస్వామ్యం అయి ప్రజలందరూ పండుగను ఘనంగా నిర్వహించుకునే విధంగా కృషి చేస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మోతే మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పేద క్రైస్తవులకు ప్రేమ విందులు, క్రిస్మస్ కానుకగా నూతన దుస్తులను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి స్థితిగతులను మార్చారన్నారు. గత పాలకవర్గాలు క్రైస్తవులను ఓటు వాడుకున్నారే గాని వారి సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద క్రైస్తవ ఆడపిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలు కట్న కానుకలు అందజేస్తున్నారు. విద్యార్థుల కు నాణ్యమైన విద్యతో పాటు వసతులతో కూడిన పాఠశాలను నెలకొల్పి ఉన్నత అభ్యసించేందుకు కృషి చేస్తుందన్నారు. చర్చి లు నమ్ముకొని ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ లకు గౌరవ వేతనాలు చెల్లిస్తూ వారిని ఆదుకుంటుంది అన్నారు. చర్చి లకు నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేస్తుందన్నారు. క్రిస్టియన్ లకు రక్షణ ఇచ్చే ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వం అన్నారు. రాజ్యాధికారం లో భాగంగా కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలలో క్రిష్టియన్ మైనార్టీ లకు అవకాశం ఇచ్చామన్నారు. ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్లకు అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు, టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, పాస్టర్లు శ్రవణ్ కుమార్, యేసయ్య, సుదర్శన్, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, టిఆర్ఎస్ నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, ఎంపిటీసీలు, సర్పంచులు, పాస్టర్లు, తాసిల్దారులు, ప్రభుత్వ అధికారులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# రాజపేటలో విధులు బహిష్కరించిన వీఆర్ఏలు

*రాజాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

జాబ్ చార్ట్‌కు విరుద్ధంగా వీఆర్ఏలతో చేయిస్తున్న వివిధ రకాల పనులను చేయించకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం విధులు బహిష్కరించిన రాజాపేట వీఆర్ఏలు నిరసన తెలిపారు. కామారెడ్డి జిల్లా వీఆర్ఏ సురేందర్ గెస్ట్ హౌస్‌లో నైట్ డ్యూటీ చేసి వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై మరణించడాని ఇట్టి మరణం జాబ్ చార్ట్ లో లేని విధులను అతనితో చేయించడం మూలాన జరిగిందని అన్నారు. జాబ్ చార్ట్ లో ఉన్న విధంగా కేవలం గ్రామాల్లో ఉండి విధులు నిర్వహిస్తామని, తమవి కాని, జాబ్ చార్ట్‌లో లేని పనులను చేయమని తమని పురమాయించడం గానీ, ఆదేశాలు ఇవ్వడం గానీ చేయొద్దని విన్నవించు కున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలైన వీఆర్ఏలందరికీ పే స్కేల్, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగం వంటి డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం మాపై చూపిస్తున్న అలసత్వానికి నిరసనగా వీఆర్ఏ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు తాము విధులు బహిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైలారం కృష్ణ జిల్ల కో కన్వీనర్ మీసాల జగన్ జిల్లా మహిళా కో కన్వీనర్ గజ్వేల్ కవిత శ్రీను బాలయ్య నరసింహ భవాని స్వరూప మహాలక్ష్మి అంజయ్య మల్లేశం నవీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా తహసిల్దార్ రవికుమార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు నినాదాలు చేశారు.



## రంగనాయక స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

*ఆలేరు టౌన్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ గొదా రంగనాయక స్వామి దేవాలయంలో మొదటి రోజు మంగళగిరి శేషగిరి, రాజు పంతులు అధ్వర్యంలో శుక్రవారం రోజున ఆలయ పూజారులు సంప్రదాయ బద్ధంగా వేడుకలను ప్రారంభించరు. ఈ సందర్బంగా ఆలయ పూజారులు మాట్లాడుతూ. ఈరోజు నుంచి 2023, జనవరి 15వ తేదీ వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని నెలరోజులు సూర్యోదయానికి ముందే గోదాదేవి వ్రత పర్వం, మార్గళి, పాశురాల పఠనం కొనసాగించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 14న గోదాదేవి కల్యాణం నిర్వహిస్తారు. యువతులు వేడుకల్లో హారతి నివేదన చేయడం సంప్రదాయంగా వస్తోంది. ధనుర్మాసోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ వంశీ పటేల్, లతా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

*అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డా,గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలు అర్వపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండ గాని సోమేశ్ గౌడ్‌లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి కో - ఆర్డినేటర్ పంది ఎర్ర నర్సయ్య, దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యా సాగర్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, స్థానిక సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, కనుకు పద్మ శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచ్ లు పెరుమండ్ల పద్మ వెంకటయ్య, ఉగ్గం ఉపేంద్ర లింగరాజు, సెల్ మండల అధ్యక్షుడు పొట్టేపాక సైదులు, సీనియర్ నాయకులు కాపా వెంకటేశ్వర రావు, బందెల అర్వపల్లి, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిదులు,మండల ముఖ్య నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీలో మొక్కల పెంపకానికి ఏర్పాట్లు

### సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి

*నూతనకల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



వచ్చే సంవత్సరం హరిత హారంలో భాగంగా మొక్కలు నాటేందుకు ముందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలతో మట్టిని బ్యాగులో నింపి విత్తనాలు నాటిస్తున్నామని అన్నారు. అన్ని రకాల పూల మొక్కలు పండ్ల మొక్కలను పెంచి గ్రామ ప్రజలకు పంపిణీ చేస్తామని తెలిపారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి శర్మ టి ఏ వెంకటేశ్వర్లు లింగయ్య ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

*మద్దిరాల, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జిల్లా రైతుబంధు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ కేక్ కట్ చేసి గ్రంథాలయం ఎదుట మొక్కలను నాటారు. పరిధిలోని గోరంట్ల గ్రామంలో ఎంపీటీసీ సిరంశెట్టి వెంకన్న టిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి సూర్యుని నరసింహారావు డైరెక్టర్ బద్దం సంజీవరెడ్డి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోడి శ్రీను జిల్లా నాయకులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 129వ రోజు కొనసాగుతున్న దీక్ష

*రాజాపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త*



రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు శుక్రవారం 129వ, రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షనీలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో చిన్నగౌరయిపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు గురంసిద్ది రాములు కటకంపెద్ద వెంకటేశం కలకుంట్ల కొమురయ్య చల్లురుచిన్నపోచయ్య యస్.కె.హుసేన్ పులినవీన్ ఎలాగందులశ్రీనివాస్ లెల్లపాటి నర్సిరెడ్డి ఎదునూరి ప్రబాకర్ బండరిరాజు లెల్లపాటినర్సిరెడ్డి కటకం నాగేష్ కటకం గణేష్ పాము సత్తయ్య మదురి వెంకటేశం మనీష్ యస్.కె.హుసేన్ నెరల్ల బద్రయ్య కుందనపల్లి రాజు చిట్టిమిల్ల శ్రీనివాస్ ఆడెపు శ్రీశేలం రసమల్ల శ్రీశేలం మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## దర్గా ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయాలి

*అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

ఈ నెల 23న వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో జరిగే అర్వపల్లి హజ్రత్ ఖజా నసీరుద్దీన్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాన్ని జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ, రెంట్ కలెక్టర్ జానీ, దర్గా ఖాదీమ్ ఎండి మౌలానా కోరారు. ఈ నెల 23న అర్వపల్లి పోలీస్ స్టేషన్ నుండి గంధం ఊరేగింపు, 24న దీపారాధన కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ ఉసు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# కొనసాగుతున్న హామాలీల నిరవదిక సమ్మె

చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హామాలీ యూనియన్ ఆధ్వర్యంలో హామాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు శుక్రవారం నాటికి మూడో జోరుకు చేరాయి. ఈ సందర్భంగా పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, సిపిఐ పట్టణ అధ్యక్షులు పగిళ్ల మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. గత రెండేళ్ల క్రితం కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పెంచిన రేట్లను అమలు చేయడం లేదన్నారు. దీంతో హామాలీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు.




పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు టంగుటూరి రాములు, ఎస్.ఎ.రహమాన్, దాసరి యాదయ్య, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, అబ్బాస్, మహేష్, ఈశ్వర్, ఇరిగి సంజీవ, యాదయ్య, స్వామి, లింగస్వామి, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోమవరపు నర్సింహా-లక్ష్మమ్మల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురు స్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, ముత్యాల ప్రబాకర్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజ నేయులు, బోరెం రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మలిగె శ్రీను, జెల్లా మురళి, సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బత్తుల స్వామి, బండమీది మల్లేశం, కందుల వెంకటేశం, శివ, అఖిల్, సుక్క సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.



**బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 35వ రోజు మీసాల నరేష్-వరలక్ష్మీ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశం చారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్, చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, భద్రమ్మ రామలింగయ్య, మండల నాయకులు పంది యుగేందర్, రామావత్ బిముడు, గంగాధరి శ్రీను, దుబ్బాక యల్లం రాజు, గుండె ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన సారథులు

మోతె, డిసెంబర్ 15, ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌కు పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ,మద్దెల సందీప్, పల్లెల లక్ష్మణ్ ,కుందమల్ల నాగలక్ష్మి, పల్లెల రాము, గజ్జి మంజుల ,మేడిపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.



# బీర్ల ఫౌండేషన్ సాయం అందజేత

రాజాపేట, డిసెంబర్ 16 ప్రభావతవార్త



రాజపేట మండల కేంద్రంలో లవణం నాగరాజు మృతి చెందగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరేని నవీన్ కుమార్ పొట్ట పత్తిని వెంకటేశం శ్రీ రాముల ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజా నిర్మాణానికి కృషి

సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం నల్గొండ మరియు తెలంగాణ రాష్ట్ర నియంత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీజు డిగ్రీ కాలేజీ సెమినార్ హాల్ సూర్యాపేట లో ఎయిడ్స్ పై యువతకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి శ్రీ వెంకట్ రెడ్డి గారు ముఖ్య అతిధిగా విచ్చేసి యువత ఇలాంటి అవగాహన సదస్సులను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. యువత తమ తమ గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని కోరారు. 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. లైంగిక వ్యాధులు ఎయిడ్స్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలంగాణ రాష్ట్ర నియంత్ర సంఘం సభ్యులు సుధాకర్, సంపతయ్య, రవీందర్ వివరించారు. ఈ సదస్సులో నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు, మధు, కొండా నాయక్, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన విఆర్ఎలు

చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త



విఆర్ఎల న్యామయైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం జిల్లా కో-కన్వీనర్ కొమ్ము నర్సింహా, మండల అధ్యక్షులు కానుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల భిక్షపతి, డివిజన్ కోశాధికారి చింతల జ్యోతి, మండల కార్యదర్శి సుక్క పారిజాత, గౌరవ అధ్యక్షులు మారుపాక కరుణాకర్, కోటయ్య, రామచంద్రం, ముత్యాలు, శేఖర్, రాజశేఖర్, జి.వెంకటేశం, జె.వెంకటేశం, రాధిక, జైహింద్ తదితరలున్నారు.

# ఎస్.లింగోటంలో 'దివీస్' ఉచిత మెగా వైద్య శిబిరం

చౌటుప్పల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త



చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న ఉచిత మెగా వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నేలపట్ల వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య అన్నారు. ఎస్.లింటోటం గ్రామంలో దివీస్ యాజ మాన్యం, తంగడపల్లి పిహెచ్‌సి సమన్వయంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాడు అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల పక్షాన యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో డా॥ జయంత్ కుమార్‌ల ఆద్వర్యంలో వైద్య బృందం వైద్య పరీక్షలు చేసి ఉచితంగా సమకూర్చిన మందులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, హెచ్ఇఓ సత్యనారాయణ, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# ఇంటింటా కుటీర పరిశ్రమ స్థాపించాలి : ఎస్ఆర్‌టిఆర్ఐ ప్రొఫెసర్ సాయిలక్ష్మీ

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త



శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఇంటింటి కుటీర పరిశ్రమలు స్థాపించుకుని స్వయం ఉపాది పొందాలని ఎస్ఆర్‌టిఆర్ఐ సంస్థ డైరెక్టర్ ప్రొ.సాయిలోక్ష్మ అన్నారు. నారాయణపురంలో సాయి ఓరల్ హెల్త్ పౌండేషన్ సౌజన్యంతో ఎస్ఆర్‌టిఆర్ఐ ఆద్వర్యంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీ శిక్షణ కేంర్దంలో శుక్రవారం నిర్వహించిన సమావేవంలో ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా కుట్టు శిక్షణలో సైతం నైపున్యతను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం యాదయ్య, శిక్షకురాలు వినోద, కిషోర్ తదితరులున్నారు.

## మంత్రి ఇంటి ముందు ధర్నా

**సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మంత్రి జగదీష్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకి 300 మంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పలు సమష్యాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడానికి వెళుతున్న నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం దుర్గమార్గమైన చర్య అని జిల్లా అధ్యక్షడు పోలేబొయిన కిరణ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలమైందని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్ మెంట్స్ , స్కాలర్ షిప్స్ 3500 కోట్లు పెండింగులో ఉందన్నారు. దీనితో అనేక మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటు స్కాలర్ షిప్స్ , రియంబర్స్ మెంట్స్ రాక ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఇంట్లో నుండి డబ్బులు కడితేనే తమ సర్టిఫికేట్ లు ఇస్తామని లేకపోతే ఇవ్వమని అంటున్నారు. కావున వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అవే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడలు లేక బయటి వ్యక్తులకు జల్సాల కోసం అడ్డాగా మారుతుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తా అని చెప్పి 8 సం. రాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తాత్సరం చేస్తుంది. జిల్లా కేంద్రంలోని శిథిలావస్థలో చేరుకున్న ప్రభుత్వ పాటశాలలకు , వసతి గృహాలకు స్వంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు మరియు కాస్మొటిక్ చార్జీలను వెంటనే పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు విచ్చల విడిగా ఫీజులను పెంచింది. దీనితో విద్యార్థిలకు ఆర్థికంగా భారంగా మారుతున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన ఫీజులను వెంటనే తగించాలని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు. లేని యెడల ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిడమర్తి భరత్ , కేశబోయిన వంశీ, ,మహిపాల్, వంశీ, శివ,యశ్వంత్, రాజు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోస్టల్ ప్రమాద భీమా

**అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

పోస్టల్ ప్రమాద భీమా పథకం పేద ప్రజలకు ధీమాగా ఉంటుందని ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగో విడత పోస్టల్ ప్రమాద బీమా పథకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పోస్టల్ ప్రమాద బీమా పాలసీ నీ అందించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దీనితో సభ్యులందరికీ జీవితానికి భరోసా కల్పించనున్నట్లు తెలిపారు. పోస్టల్ ప్రమాద బీమా తో ఎంతో లబ్ధి చేకూరుతుందని దీనిని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 8 వేల మందికి భీమా అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు రాష్ట్ర నాయకులు పత్తి పురం విజయ్, మండల నాయకులు భైరబోయిన సైదులు , భైరబోయిన మహారాజు, బింగి కృష్ణమూర్తి, గిద్దె రామ నరసయ్య,వీర పాపయ్య,తిరుపతి,యాదగిరిరాజు,రవి,మద్దిరాల మండలం తన్నీరు మహేష్,తునికి భద్రయ్య, కట్కోజు నాగరాజు, పోతరాజు సురేష్, వెంకన్న, రమేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎన్డీఆర్ఎఫ్ బృందం

**సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు డిజాస్టర్ మేనేజ్మెంట్లో భాగంగా ఎన్డిఆర్ఎఫ్ బృందం సూర్యాపేట జిల్లాలోని పాలకవీడు మండలంలో గల జాన్ పాడు గ్రామం వద్ద ఉన్న దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మాక్ డ్రిల్ నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ జిల్లా సూపరెంటెండెంట్ అఫ్ పోలీస్ రాజేంద్రప్రసాద్ తో చర్చించారు. డిసెంబర్ 20వ తేదీన దక్కన్ సిమెంట్స్ నందు నిర్వహించే మ్యాక్ డ్రిల్‌పై వారు చేయబోయే తీరును వారి వృత్తి నైపుణ్యాన్ని జిల్లా కలెక్టర్కు వివరించారు. అకస్మాత్తుగా సంభవించే ఏదైనా ప్రమాదం వచ్చినప్పుడు నిజ జీవిత పరిస్థితిని ఎలా నిర్వహించుకోవాలో తెలుసుకోవడానికి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు మాక్ డ్రిల్ నిర్వహిస్తరు కావున కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయ వలసి ఒదిగా వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందించవలసిందిగా జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు కలెక్టర్ తెలిపారు.



ఫ్యాక్టరీలలో సాధారణంగా జరిగే ఆకస్మిక మంటలు ,ఫాగింగ్, కూలింగ్ బ్లాస్ట్ ల గురించి ఎన్ డి ఆర్ ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ పింటు నంది కలెక్టర్కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బబుల్ విశ్వాస్, ఏఎస్ఐ రోహిత్ శర్మ, హవల్దార్ ఏం గోవిందరావు, ఆర్డిఓ వెంక రెడ్డి, దక్కన్ సిమెంట్ అధికారి బాబురావు, డిఎస్పిలు నాగభూషణం, వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజసేవలో లయన్స్ క్లబ్ సేవలు

**సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో 145వ రోజు అల్పాహారం వితరణ**

**సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఆదుర్తి రమేష్ చంద్ర తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి బంధువులకు ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ ద్వారా దాతల సహకారంతో 144 రోజులుగా ప్రతిరోజు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వారి బంధువులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిరోజు జరుగు అల్పాహార కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సుమారు 300 మందికి అల్పాహార దాతలుగా వ్యవహరించిన డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ సల్వాది రమేష్ కుమార్ మాట్లాడుతూ మా కుమార్తె దివ్య సుధా శ్రీనిత పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం అందజేసినట్టు తెలిపారు. నిత్యం పేద ప్రజలకు అల్పాహారం అందించుటకు కృషి చేస్తున్న డాక్టర్ రమేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. సూర్యాపేట అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందిస్తుందని కొనియాడారు. సూర్యాపేటకు మెడికల్ కళాశాల రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ హై స్కూల్ ప్రిన్సిపాల్ మర్రు హనుమంతరావు డాక్టర్ సల్వాది సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## అనఘాదేవి ఆశీస్సులు అందరికీ లభించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ**

**సాయిబాబా ఆలయం నందు ఘనంగా అనఘాష్టమి వ్రతం నిర్వహణ**

**సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

అనఘాదేవి ఆశీస్సులు అందరికి లభించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. స్థానిక సాయిబాబా ఆలయం నందు దేవాలయం చైర్మన్ సవరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన అనఘాష్టమి వ్రతం నందు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దత్తాత్రేయుని భార్య అనఘాదేవి (దుర్గ, లక్ష్మి, సరస్వతీ దేవిల అంశ) పుట్టిన రోజు బహుళ శుద్ధ అష్టమి నాడు ప్రతి నెలా సాయిబాబా ఆలయం నందు అనఘాష్టమి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ సవరాల సత్యనారాయణ చెప్పారు. సాయిబాబా ఆలయం నందు గత ఐదు సంవత్సరాల నుండి ఈ వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 300 మంది మహిళలు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ ఆధ్వర్యంలో వ్రత కథలు చదివి వినిపించారు. అష్టాదశ కలశాలతో పూజను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ చైర్మన్ పోల చిన్న పురుషోత్తం, చైర్మన్ సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కామ్లెకర్ శంకర్, ట్రెజరర్ గజ్జెల మురళి, ఉపాధ్యక్షుడు చలవాది రామారావు, ట్రస్ట్ మెంబర్లు రాచర్ల రామారావు, రాచర్ల వెంకన్న, మొరిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చౌరస్తాలో అన్నదానం

**తిరుమలగిరి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌ రస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్స య్య, పట్టణ అద్యక్షుడు సామాంజనేయులు, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి,తునికి పాటి రాంబాబు, గజ్జి ఉపేందర్, రాముగౌడ్, సందీప్‌మెహత, గుండా ఈశ్వరయ్య, భాస్కర్, బిఆర్ఎస్ నాయకు లు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

**తిరుమలగిరి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలకేంద్రంలోని ఎమ్మెలే య్య నివాసంలో ఎమ్మెల్యే



పుట్టినరోజు సందర్భంగా మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 150 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రఘునం దన్‌రెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా కన్వీనర్ కలె ట్లపల్లి శోభన్‌బాబు, ఇమ్మడి సోమనర స య్య, నరోత్తమరెడ్డి,లింగయ్య,గణే ష్, భాస్కర్, బాబు, నాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్యలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**తిరుమలగిరి డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని మండల మహిళ సమాఖ్యలో ఎమ్మెలే య్య కిశోర్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మహిళలు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సైదులు, సిసి విజ యలక్ష్మి, యాదయ్య, లక్ష్మణ్, వివిధ గ్రామాలసంఘం అధ్యక్ష, కార్యదర్శులు, విఏవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

**తిరుమలగిరి డిసెంబర్ 16 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలకేం ద్రంలో కావనెట్ చర్చిలో మినీ క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా 100 మంది విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు రఘున ందన్‌రెడ్డి, పాస్టర్ ఇరుగు శ్యాంసన్, సిహెచ్.సుధీర్, సురేష్, జ్యోతి, రవీందర్, విజయపాల్, కందుకూరి యాద మ్మ, ప్రభుదాస్, మల్లయ్యయాదవ్, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.